ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
మంగళవారం 14-04-2026 పేజీలు : 16

# మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27 వ వర్ధంతి



ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 27 వ వర్ధంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో వారి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నివాళులు అర్పించారు. తెలుగు రాష్ట్రాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న నాయకుడు దుద్దిళ్ల శ్రీపాదరావు అని ఈ సందర్భంగా సీఎం అన్నారు. సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ వరకు అన్ని పదవులకు వన్నె తెచ్చిన నేత అని ఆయన కొనియాడారు. శాసనసభ ఔనత్యాన్ని పెంపొందిస్తు హుందాగా ఆయన సభను నడిపిన తీరు శ్లాఘనీయమని ముఖ్యమంత్రి అన్నారు. దుద్దిళ్ల శ్రీపాదరావు గారి జీవితం నేటి తరానికి ఒక గొప్ప స్ఫూర్తి అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ వేం నరేందర్ రెడ్డి,

# మహనీయులు.. డా. బీఆర్ అంబేద్కర్

## ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి



భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జయంతి (ఏప్రిల్ 14) సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ గారు చేసిన కృషిని ఆయన కొనియాడారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు ఆయన నిరంతరాయంగా కృషి చేశారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును తన ముందుచూపుతో ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ గారు భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని స్మరించారు. అణగారిన వర్గాల ప్రజల హక్కులకు అంబేద్కర్ గారు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఆ మహనీయుని ఆశయాల సాకారానికి మనమంతా కృషి చేయాలని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు.

బాబాసాహెబ్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయటంతో పాటు రాష్ట్రంలో దళిత, గిరిజన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో గతంలో ఎప్పుడూ లేని విధంగా మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు ప్రజా ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు.

రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతుందని అన్నారు. దీంతో అన్ని వర్గాలు, అన్ని మతాల పిల్లలందరూ ఒకే చోట నాణ్యమైన విద్యాబోధనను అందుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సింగూరు ప్రాజెక్ట్ సేఫ్టీ పనులు వేగంగా పూర్తి చేయాలి

- మరో యాభై ఏండ్లు ప్రాజెక్ట్ పటిష్టంగా ఉంటుంది
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- సింగూర్ గురుకుల పాఠశాల సందర్శన
- విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, స్పోర్ట్స్ ఫెసిలిటీలు కల్పించాలని మంత్రి ఆదేశం

9 పేజీలో...



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేద్దాం

**కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపు**

**ఊరూరా అరైవ్ -- అలైవ్ గ్రామ సభలు**

13 పేజీలో...



# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్, ఏప్రిల్ 13 :(విజన్ ఆంధ్ర )ఆర్మూర్ పట్టణంలోని రాంమందిర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మామిడిపల్లిలో గల సెయింట్ పాల్స్ హైస్కూల్ లో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులు హాజరు గురించి ఆరా తీయగా, రెండు కేంద్రాలలోనూ పూర్తి స్థాయిలో హాజరు అయ్యారని నిర్వాహకులు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగానే నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? స్ట్రాంగ్ రూం నుండి ఎన్ని గంటలకు ప్రశ్న పత్రాలు కేంద్రానికి చేరుకున్నాయి, ఆ సమయంలో పోలీస్ ఎస్కార్ట్ ఉందా? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి వసతి, ప్రథమ చికిత్స అందుబాటులో ఉందా? లేదా? అని గమనించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ ఉన్నారు.



# గండి రామారం ఎత్తిపోతల పనులను త్వరగా పూర్తి చేయాలి

**-- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



2 పేజీలో...

# బౌరంపేటలో రూ.100 కోట్ల సర్కారు భూమి 'స్వాహా'?



13 పేజీలో...

# బాధను దిగమింగి భవిష్యత్తు వైపు...

**-తండ్రి మృతి... అయినా ధైర్యంగా పరీక్షకు హాజరు**

**-భవిష్యత్తు కోసం కన్నీరు మింగిన పదవ తరగతి విద్యార్థిని**



దౌల్తాబాద్, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర): జీవితంలో కొన్ని విషాద క్షణాలు మనసును చీల్చేస్తాయి. అలాంటి సమయంలో కూడా తన భవిష్యత్తు కోసం ధైర్యంగా ముందడుగు వేసిన అరుదైన సంఘటన దౌల్తాబాద్ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని గొడుగుపల్లి గ్రామానికి చెందిన సంద ఐశ్వర్య (15) తన తండ్రి మరణ దుఃఖాన్ని పక్కనబెట్టి పదవ తరగతి పరీక్షకు హాజరై అందరి హృదయాలను కదిలించింది. వివరాల్లోకి వెళితే... సంద ఐశ్వర్య తండ్రి సంద శ్రీనివాస్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతూ వచ్చారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం ఆయన కన్నుమూశారు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇంటి అంతటా కన్నీటి వాతావరణం నెలకొంది. ఇలాంటి పరిస్థితిలో సాధారణంగా ఎవరికైనా తట్టుకోలేని మానసిక స్థితి ఉంటుంది. అయితే ఐశ్వర్య మాత్రం తన భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ కఠిన నిర్ణయం తీసుకుంది. తండ్రి అంత్యక్రియల ఏర్పాట్ల మధ్యలోనే తన బాధను దిగమింగి పరీక్షకు హాజరయ్యేందుకు సిద్ధమైంది.

కన్నతండ్రి మృతితో కలత చెందిన మనసుతోనే పరీక్ష కేంద్రానికి చేరుకున్న ఐశ్వర్య, తన భావోద్వేగాలను అదుపులో ఉంచుకుని పరీక్ష రాయడం అక్కడి ఉపాధ్యాయులు, సహ విద్యార్థులను కదిలించింది.

# డ్రైనేజీ నీరు ఇంట్లో కి..... పట్టించు కోని సర్పంచ్

**హాజీపూర్ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు.....**



బాన్సువాడ ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర). ఇంట్లోకి డ్రైనేజీ నీరు పట్టించుకోని గ్రామ సర్పంచ్ సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన హాజీపూర్ గ్రామస్తులు. బాన్సువాడ నియోజకవర్గం లోని నసురుల్లాబాద్ మండల పరిధి లోని హాజీపూర్ గ్రామం లో ప్రధాన రోడ్డు పై డ్రైనేజీ నీరు ప్రవహించి పలువురి గ్రామస్తుల ఇండ్లలోకి చేరుతున్న స్థానిక సర్పంచ్ పట్టించుకోవడం లేద ని వారు ఆవేదన చెందారు. హాజీపూర్ గ్రామం లోని కట్టకింది తండా లో రోడ్డు మీద పేరు కు పోయిన డ్రైనేజీ నీరు తో గ్రామస్తులు విష జ్వరాల తో బాధపడుతున్న గ్రామ పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని దీని తో చిన్న పిల్లలు, వృద్ధులు ఆ రహదారి వెంబడ నడవాలంటే ఇబ్బందులకు గురవుతున్నట్లు వారు పేర్కొన్నారు. వెళ్లే మార్గం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. అంతే కాకుండా రోడ్డు మీద ఎండ పెట్టిన వడ్లు కూడా కలిసి పోయే అవకాశం ఉంది కాబట్టి అధికారులు స్పందించి ఈ డ్రైనేజీ నీరు తొలగించాలని గ్రామస్తులు కలెక్టర్ వినతి పత్రం లో కోరారు. ఈ ప్రజావాణి కార్యక్రమం లో కలెక్టర్ ఫిర్యాదు లో హాజీపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్: కేవలం ఒక పేరు కాదు.. ఒక విజ్ఞాన విప్లవం

గడపాలి పరమేష్ AIPSU రాష్ట్ర ఉపాధ్యక్షుడు.

నేడు ప్రపంచవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు జరుగుతున్నాయి.

ముధోల్ :ఏప్రిల్ 13:విజన్ ఆంధ్ర : సాధారణంగా అంబేద్కర్ అంటే మనకు రాజ్యాంగం, రిజర్వేషన్లు మాత్రమే వస్తాయి. కానీ, చరిత్ర పుటల్లో మరుగున పడిపోయిన ఆయన మేధస్సు, ఈ దేశ అభివృద్ధికి ఆయన వేసిన బలమైన పునాదులు నేటి యువతకు, ముఖ్యంగా విద్యార్థి లోకానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంబేద్కర్ గారు ప్రపంచ ప్రఖ్యాత కొలంబియా యూనివర్సిటీ మరియు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి అర్థశాస్త్రంలో డాక్టరేట్లు పొందిన తొలి భారతీయుడు. భారతదేశ కేంద్ర బ్యాంకు అయిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు వెనుక ఆయన రాసిన 'ది ప్రాబ్లమ్ ఆఫ్ ది రూపీ' అనే పరిశోధనా పత్రం ఉందనే విషయం నేటికీ చాలా మందికి తెలియదు. దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లకు ఆయన అప్పుడే శాస్త్రీయ పరిష్కారాలు చూపారు. దేశంలో విద్యుత్ శక్తి, నీటి పారుదల సౌకర్యాలు మెరుగుపడటానికి అంబేద్కర్ గారు చేసిన కృషి అనన్యం. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలోనే 'కేంద్ర జలవనరుల కమిషన్' ఏర్పడింది. దామోదర్ వ్యాలీ, హీరాకుడ్ వంటి భారీ బహుళార్థసాధక ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు. వ్యవసాయం పట్ల, రైతు సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న దూరదృష్టికి ఇవి నిదర్శనాలు. కేవలం ప్రాజెక్టులే కాకుండా, దేశవ్యాప్తంగా విద్యుత్ గ్రిడ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో కూడా ఆయన పాత్ర మరువలేనిది. నేడు ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న 8 గంటల పనివేళల వెనుక ఉన్న అసలు వ్యక్తి అంబేద్కర్ గారు. అంతకుముందు 12 గంటలుగా ఉన్న పనివేళలను ఆయన తగ్గించారు. మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు, ఉద్యోగులకు పీఎఫ్ , ఈఎస్ఐ వంటి సౌకర్యాలు ఆయన చొరవతోనే చట్టబద్ధం అయ్యాయి. కార్మిక చట్టాల్లో ఆయన తెచ్చిన మార్పులు నేటికీ కోట్లాది మంది శ్రామికులకు రక్షణగా ఉన్నాయి. అదేవిధంగా, మహిళలకు ఆస్తి హక్కు, సమాన గౌరవం కల్పించేందుకు ఆయన ప్రవేశపెట్టిన 'హిందూ కోడ్ బిల్లు' ఆధునిక భారత స్త్రీ సాధికారతకు తొలి అడుగు. అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ తన 250 ఏళ్ల చరిత్రలో అత్యంత ప్రతిభావంతులైన వంద మంది విద్యార్థుల జాబితాను రూపొందిస్తే, అందులో మొదటి స్థానం బాబాసాహెబ్ దే. అందుకే ఆయనను ప్రపంచం 'సింబల్ ఆఫ్ నాలెడ్జ్' అని పిలుస్తుంది. 9 భాషల్లో ప్రావీణ్యం, 32కు పైగా విభిన్న సబ్జెక్టుల్లో లోతైన అవగాహన కలిగిన ఆయన, విద్యే అన్ని సమస్యలకు ఏకైక పరిష్కారమని నమ్మారు. విద్యార్థులు విదేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదవడానికి ప్రభుత్వమే స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలనే ఆలోచనను దేశంలో మొట్టమొదటగా అమలు చేయించిన మేధావి ఆయన. అంబేద్కర్ గారిని కేవలం ఒక వర్గానికో, కులానికో పరిమితం చేయడం అంటే ఆయన మేధస్సును అవమానించడమే. ఆయన ఒక "యూనివర్సల్ మ్యాన్". చదువు ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మిన ఆయన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి. బాబాసాహెబ్ కన్న కలలను నిజం చేయడంలో చాత్రశాఖ వంటి విద్యార్థి సంఘాలు ఎల్లప్పుడూ ముందుంటాయి. విద్యార్థి లోకాన్ని మేల్కొలిపి, వివక్ష లేని విద్యా వ్యవస్థ కోసం నిరంతరం పోరాడటమే మా లక్ష్యం.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది

వికారాబాద్ జిల్లా దుద్యాల మండల పరిధి లోని లగచర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ గురించి చిన్న పిల్లలకు వాహనాలు ఇస్తే ఇచ్చిన వాళ్ళ పెన్నా కేసులు నమోదు చేస్తారు, మద్యం తగ్గి వాహనాలు నడపరాదు, ప్రతి ఒకరు హెల్మెట్ ధరించాలి,అన్ని కానిస్టేబుల్ కిషన్ వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మోహన్ ఉప సర్పంచ్ మహేష్ వార్డ్ సభ్యులు కృష్ణ మణికంఠ మాదారప్ప అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు కవిత, మంజుల, గ్రామంలోని యువకులు పెద్దలు పాల్గొనడం జరిగింది.

# గండి రామారం ఎత్తిపోతల పనులను త్వరగా పూర్తి చేయాలి -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 13, (విజన్ ఆంధ్ర) : గండి రామారం ఎత్తిపోతల పథకం లిఫ్ట్ 1 పనులను 30 జూన్ నాటికి పూర్తి చేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం హన్మకొండ చింతగట్టు క్యాంప్ లోని నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో గండి రామారం ఎత్తిపోతల పథకం పనులపై నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ సుధీర్, అధికారులు, కాంట్రాక్టర్లు, చిల్పూర్, వేలేరు మండలాల సర్పంచులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గండి రామారం లిఫ్ట్ 1 పైన వేలేరు, చిల్పూరు మండలాల రైతులు నుండి డిమాండ్ ఎక్కువగా ఉందని అన్నారు. లిఫ్ట్ 1 పనులు పూర్తి చేసేందుకు ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు. గ్రామంలో అదనపు చెరువులు, కుంటలు నింపేందుకు రైతుల నుండి వచ్చిన విజ్ఞప్తులకు వెంటనే ఎస్టిమేషన్లు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని తెలిపారు. అధికారులు వారానికి రెండు సార్లు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించి పూర్తి చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఎస్ఈ సీతారాం, డిఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు, చిల్పూర్, వేలేరు మండలాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



తుంగతుర్తి, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర): తుంగతుర్తి మండలంలోని వివిధ గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ఆధ్వర్యంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలను కొనసాగిస్తామని గిరిధర్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఏపీఎం యాదమ్మ, మార్కెట్ డైరెక్టర్ వాసం వెంకన్న, మాజీ జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ గుడిపాటి వెంకటరమణ, సోలీపురం కన్నారెడ్డి, ఉప సర్పంచ్ సాయి కుమార్, పసుల అశోక్ యాదవ్, కేంద్ర నిర్వాహకులు శైలజ, లక్ష్మి, ఐకేపీ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతలపై అవగాహన కార్యక్రమం

కొమురవెల్లి ,ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర ) : కొమురవెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రోడ్డు భద్రతలపై గ్రామసభ నిర్వహించడం జరిగింది. సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల ప్రకారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పద్మాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రతలపై అవగాహన కల్పించడం కోసం గ్రామస్థాయిలో గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ సభ్యులుగా మహాదేవుని భాస్కర్, అంబా బాయ్ కే సంతోష, పాశం శ్యామల, పోతుగంటి సుజాత, సార్ల సంధ్యారాణి, ఎక్కడ దేవి కనకరాజ్, దేశెట్టి లక్ష్మణ్ లను నియమించి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ మహాదేవని శ్రీనివాస్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం ప్రాణాలకు అత్యంత ప్రమాదకరమని హెచ్చరిస్తూ, అలాంటి నిర్లక్ష్యపు చర్యలు కుటుంబాలను దెబ్బతీస్తాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలనీ సూచించారు. రోడ్లపై

**-ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతలపై అవగాహన కార్యక్రమం**

**- గ్రామస్థాయిలో రోడ్డు భద్రతల పై కమిటీ ఏర్పాటు**



జాగ్రత్తగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీణా బండి లక్ష్మప్ప , ఎస్సై తోట మహేష్ , గ్రామ కార్యదర్శి రాజు, సర్పంచ్ పద్మాంజనేయులు, ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మొలంగూర్ లో భూత వైద్యం భయాందోళనలో కాలనీవాసులు గ్రామస్తులు....

**ఓ పక్క గుప్త నిధుల తవ్వకాలు...**

**పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు...**

విజన్ ఆంధ్ర( శంకరపట్నం ఏప్రిల్ 13) మొలంగూర్ గ్రామంలో భూత వైద్యుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండ పోతుందని, దీంతో గ్రామంలోని ఓ ప్రదేశంలో నిత్యం భూత చేస్తూ అమాయక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి నాటి నైజాం కాకతీయుల కాలం నుండి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, ఇటీవల కాలంలో గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలకు అందజేయడం జరిగిందని, కాకతీయులు, నైజాం రాజులు హైదరాబాద్ సంస్థానముగా ఏర్పాటు చేసుకొని పాలన కొనసాగించిన సమయంలో, ఇక్కడ ఉన్న ఖిల్లా పై తవరాన్ని ఏర్పాటు చేసుకొని, తమ కుటుంబ సమేతంగా గ్రామంలో నివాసము ఉండి పాలన కొనసాగించినారని నేటికీ నాటి కాలము రాజులు, నవాబ్ దొరలు పాలించిన ఆడవాళ్లు కనబడుతున్నాయని, మొలంగూర్ ఖిల్లా సమీపంలో ఉన్న దూద్ బావి నీటీ ని కూడ కాకతీయులు నైజాం కాలము పాలకులు, హైదరాబాద్ పట్టణానికి గుర్రాలపై తీసుకెళ్లి సేవించారని, దూద్ బావి నీతికి ఓ ప్రత్యేకత ఉంది. సర్వరోగ నివారణ ఆరోగ్యం అని నేటికీ నమ్ముతాం. దూది భావి పరిసరాల్లో గల ప్రాంతాల్లో నాటి నైజాం కాకతీయ రాజులు దాచి ఉంచిన గుప్త నిధుల కోసం, కొంతమంది ముఠాలుగా ఏర్పడి గుప్త నిధుల తవ్వకాలు2026 మార్చ్ 25న బయటపడిన ఘటనలు ఉన్నాయి. గుప్త నిధుల తవ్వకాలను కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి, జిల్లా పురావస్తు శాఖ అసిస్టెంట్ అధికారి రవితేజ క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేశారని, పోలీసులు గుప్తనిధుల ముఠా ను గుర్తించకపోవడంతో, గ్రామంలో భూత వైద్యులు, పెట్రేగిపోయి. ఇస్తాను సారంగా గ్రామంలో ఓ ముఠా భూతవైద్యం చేయడంతో, సమీప కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారని, ఇతర గ్రామాల నుండి ద్విచక్ర వాహనాలపై వస్తున్న గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలో ఏ అఘాయిత్యము చేస్తారని, భయభ్రాంతులకు లోన్ అవుతున్నాం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ అధికారులు స్పందించి, గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, భూత వైద్యము చేస్తున్న ముఠాను, గుప్త నిధులు తవ్వుతున్న ముఠాను గుర్తించి చట్టపరంగా న్యాయపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము లేకుంటే ఆందోళన చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**- రోడ్డు మీద నిర్లక్ష్యం అంటే ప్రాణాలతో ఆటే!**

**- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలకు చెక్..**

**- ఎస్ఐ అబ్దుల్ రావుప్ సూచనలు**

మర్పల్లి ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర)వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలంలోని కోటమర్పల్లి, దామస్తాపూర్ పంచాయతీలలో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో భాగంగా జాతీయ రహదారి భద్రత మహోసొత్సవాలు కార్యక్రమాలను ఏర్పాటు చేసి రహదారి భద్రతపై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మర్పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ అబ్దుల్ రావుప్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యవసరమని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహన నడిపి వ్యక్తి కి ప్రమాదం జరగవచ్చు అదేవిధంగా ఎదురుగా వస్తున్న వాహనాలకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవింగ్ సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయాలని, వేగ పరిమితులను మించకుండా జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, అలాంటి అలవాట్లను



వెంటనే మానుకోవాలని తెలిపారు.

చిన్నారులు, వృద్ధులు, వికలాంగుల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామాల్లో ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు నడిపే వారు నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని చెప్పారు. ప్రమాదం సంభవించిన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీస్ లేదా అంబులెన్స్ సేవలకు సమాచారం అందించాలని, అత్యవసర నంబర్లు 100, 112 ను వినియోగించుకోవాలని సూచించారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని ఎస్ఐ అబ్దుల్ రావుప్ స్పష్టం చేశారు. గ్రామస్థులందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామ సర్పంచ్లు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు నాయకులు, పోలీసు సిబ్బంది ,గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# చిరుధాన్యాలతో పోషకాహారం అవగాహన కార్యక్రమం

టేకులపల్లి, విజన్ ఆంధ్ర ఏప్రిల్ 13 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని పడమటి గూడెం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సులానగర్ సెక్టార్ పరిధిలో స్థానికంగా లభ్యమయ్యే పోషక విలువలు గల చిరుధాన్యాలతో వివిధ రకాల వంటకాలను తల్లుల సమక్షంలో తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పోషకాహారం ప్రాముఖ్యత, సమతుల్య ఆహారం అవసరంపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్య అభివృద్ధికి సరైన ఆహారం ఎంతో కీలకమని తెలియజేస్తూ, తల్లులు ఇంట్లోనే ఆరోగ్యకరమైన వంటకాలను క్రమం తప్పకుండా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి. నిర్మల, అంగన్వాడీ టీచర్లు లీలాబాయి, అనసూర్య, శ్రావణి, సావిత్రి, రాములమ్మతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

## శ్రీ జోగుళాంబదేవి,బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) శ్రీ జోగుళాంబదేవి బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను అలంపూర్ శాసనసభ్యులు విజయుడు దర్శించుకున్నారు. ఆలయాల అర్చకులు, అధికారులు ఎమ్మెల్యేని పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్కొండ భూ వివాదం పై కలెక్టర్ కు ఫిర్యాదు - మానవ హక్కుల కౌన్సిల్



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్. సి ) ఏప్రిల్ 13:- నిజామాబాదు జిల్లా బాల్కొండ లో వీర హనుమాన్ ఆలయం ముందు భూ వివాదం గురించి నిజామా బాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు,అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి ద్వారా ఫిర్యాదు చేసారు. వివరాలు ఇలా ఉన్నాయి. హను మాన్ దేవాలయానికి సంబదించిన భూమి మాదే అని కొందరు భూ కబ్జా దారులు గుంతలు తీశారు. ఈ సమస్య పై గ్రామ పెద్దలు స్పందించి ఈ భూమి లో ఈ రోజు తేదీ 13-04-2026 గ్రామ వి. డి. సి ముందుకు వచ్చి హనుమాన్ మందిర్ భూమిని కాపాడి నారు.

ఇది ఇలా ఉండగా బాల్కొండ లో భూములు మరియు ఫిబ్రవరి 2024 లో సర్వే బృందం తో సర్వే రిపోర్ట్స్ కావాలని రెవెన్యూ సర్వే వారిచే సర్వే చేయాలని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు.

# పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు

పెన్ పహాడ్, ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర ) : పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా సోమవారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పర్యవేక్షించిన అధికారులు, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిబంధనల మేరకు పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. షెడ్యూల్ ప్రకారం పదో తరగతి విద్యార్థులకు సోమవారం పరీక్షలు పూర్తికాగా, రేపటి నుండి ఒకేషనల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండల పరిధిలోని మోడల్ స్కూల్, గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ ఒకేషనల్ పరీక్షలకు హాజరుకానున్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మెరుగైన ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# విద్యార్థి దశ నుండే అంబేద్కర్ చరిత్రపై అవగాహన కలిగి ఉండాలి

జన్నారం, ఎప్రిల్13 (విజన్ ఆంధ్ర): విద్యార్థి దశ నుండే అంబేద్కర్ చరిత్రపై అవగాహన కలిగి ఉండాలని అంబేద్కర్ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు మునేసుల శైలందర్ అన్నారు. సోమవారం రోజున జన్నారం మండలంలోని కలమడుగు గ్రామంలో ఉన్న వివేకానంద పాఠశాలలోని విద్యార్థులకు తెలంగాణ అంబేద్కర్ పూలే మహాజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్ర పుస్తకా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శైలేందర్ మాట్లాడుతూ ఒక మహోన్నత వ్యక్తి అయిన డాక్ట ర్ బీఆర్ అంబేద్కర్ చరిత్ర నేటి విద్యార్థులకు చిన్న తనం నుండే పూర్తి అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకే మా సంఘం ఆధ్వ ర్యంలో అంబేద్కర్ చరిత్ర కలిగిన పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా నాయకుడు రమేష్, పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇన్చార్జీలు తిరుపతి, మహేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కమిటీకి ఎన్నికైన అధికార ప్రతినిధులు

మంగపేట ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ మంగపేట మండల పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కమిటీకి ఎన్నికైన మండలం నుంచి జిల్లా అధికార ప్రతినిధిగా అయ్యోరి యానయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గా చింతా పున్నారావు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఏంపెల్లి సమ్మయ్య అలాగే భద్రాచలం సీతారామాంజనేయ స్వామి వారి దేవస్థాన కమిటీ మెంబర్ గా పూజారి సురేంద్రబాబు ను కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువా బొకే లతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైల జయరాంరెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు కొంకతి సాంబశివరావు జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాదా మల్లయ్య మండల నాయకులు బాసరికాని హరికృష్ణ ఏంపెల్లి వీరస్వామి జిల్లా యూత్ నాయకులు ఎడ్ల నరేష్ మండల యూత్ సోషల్ మీడియా ఇంచార్జ్ భూక్యా కుమార్ మండల యూత్ నాయకులు మూగల చంటి గద్దల మురళి మండల నాయకులు బోడ రామచందర్ పాల్గొన్నారు.



# రోడ్డు నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

## హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పోతారం గ్రామంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా సోమవారం ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను హాజరై గ్రామస్తులకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.ఐ శ్రీను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పట్ల కనీస అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణ రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలి మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల తన ప్రాణంతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. వయస్సు నిండని పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, తల్లిదండ్రులు ఈ విషయంలో బాధ్యతగా ఉండాలని సిఐ శ్రీను సూచించారు. ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లక్ష్మ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మామిడి చంద్రకళ, ఉప సర్పంచ్ బొమ్మగాని రాజ్ కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల ప్రదాత బీపీ మండల్ 44 వ వర్ధంతి

## - ఘనంగా నివాళి అర్పించిన స్థానిక నేతలు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం రోజున మండల్ కమిషన్ రూపశిల్పి, బీసీ రిజర్వేషన్ల ప్రదాత బీపీ మండల్ 44వ వర్ధంతిని బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ దండి లక్ష్మి మాట్లాడుతూ బీపీ మండల్ బీసీలకు 27%రిజర్వేషన్స్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో కల్పించిన గొప్ప మహనీయుడని,అసెంబ్లీ, పార్లమెంట్ లలో బీసీలకు రిజర్వేషన్స్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారన్నారు. మాజీ సింగిల్ విండో ఛైర్మన్ బోలిశెట్టి శివయ్య మాట్లాడుతూ చట్ట సభలలో బీసీ లకు రిజర్వేషన్ లు కల్పించాలని,బీసీలు ఉన్నత చదువులు చదవాలని,రాజకీయం గా ముందుకు రావాలన్నారు. జేఏసీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ అభినవ అంబేద్కర్ బీపీ మండల్ అని, బీపీ మండల్ సూచించిన అన్ని సిఫార్సులను అమలు చేయాలని, హుస్నాబాద్ పట్టణంలో సామాజిక సంస్కర్త లైన మహాత్మ జ్యోతి బా పులే, సావిత్రి బాయి పులే, జగ్జీవన్ రామ్, బీపీ మండల్ ఇంకా అనేక సామాజిక పరివర్తకులవిగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. కౌన్సిలర్ గాదెపాక రవీందర్ మాట్లాడుతూ బీసీలకు ప్రత్యేకంగా కేంద్రంలో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని,బీసీలు ఉద్యమాలలో ముందు ఉండాలన్నారు..బిఎస్పి హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతు కేంద్రం బీసీ లకు చట్ట సభలలో రిజర్వేషన్స్ కల్పించకపోతే గద్దె దించుదామని అన్నారు. బీసీ సంఘం రాష్ట్ర నాయకులు నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు నామినేటెడ్ పదవులలో గుర్తింపు ఇవ్వాలని అన్నారు. మార్క అనిల్ గౌడ్,వడ్డేపల్లి మల్లేశం, ముక్కెర సంపత్,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్,నాంపల్లి సమ్మయ్య, వేల్పుల రాజు, బొల్లంపల్లి ప్రసాద్, బుర్ర వెంకన్న, బుర్ర జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల సాగుతో స్వయం సమృద్ధి

## సర్పంచ్ పంతకాని సడవలి



కాటారం, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర ) : కూరగాయల సాగుతో మహిళలు స్వయం సమృద్ధి దిశగా ఆర్థిక అభివృద్ధి సాధించడం జరుగుతుందని కాటారం సర్పంచ్ పంతకాని సడవలి అన్నారు. సోమవారం కాటారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కూరగాయల విత్తనాలు, గింజలను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాలలో కూరగాయల సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చునని, దేశంలో కూరగాయల సాగు విస్తీర్ణం చాలావరకు తక్కువ ఉండడం ద్వారా జనాభాకు సరిపోను కూరగాయల ఉత్పత్తి లేకపోవడం ద్వారా నాణ్యమైన కూరగాయలు దొరకక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గ్రామాలలో కూరగాయల సాగును పెంచడానికి కేంద్ర ప్రభుత్వం భూమి పట్టా కలిగి ఉన్న రైతులకు ఉచితంగా కూరగాయల గింజల పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కాటారం సబ్ డివిజన్లోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని కూరగాయలు సాగు విస్తీర్ణం ను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొండగొర్ల భానయ్య, వార్డ్ మెంబర్ మానేం రాజబాబు, ఉద్యాన వన శాఖ అధికారి మౌనిక , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

బోధన్, ఏప్రిల్ 13(విజన్ ఆంధ్ర) : రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్లాల్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ ప్రోగ్రాం చేపట్టారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. కారు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. ఈ సందర్భంగా విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ భాస్కరా చారి, గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ అన్నపూర్ణ, గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అచ్చంపేటలో అంగన్వాడీ కేంద్రంలో వంటల ప్రదర్శన



అచ్చంపేట ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట పరిధిలోని అచ్చంపేట పట్టణంలో పదవ సెంటర్ లో సోమవారం వంటల ప్రదర్శన నిర్వహించారు పోషక ఆహార ప్రదర్శన అంగన్వాడి సెంటర్ నిర్వాహకురాలు సంధ్య ఆరోగ్యకరమైన చిరుధాన్యాలు కూరగాయల వంటకాల తదితర వాటిపై ప్రదర్శన నిర్వహించడం జరిగింది ప్రదర్శనలో పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని అంగన్వాడి పదవ కేంద్రంలో ఆకుకూరలతో వంటలు ప్రదర్శన నిర్వహించి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నారులకు తెలియజేయడం జరిగింది ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండి ఆరోగ్యకరమైన దేశంగా ఉండాలని వంటల ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## బాల వికాస సేవలు అభినందనీయం..

**- బురహాన్ పురం సర్పంచ్ గుగ్గిళ్ళ వెంకటమ్మ వెంకన్న..**

**- బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..**

మరిపెడ , విజన్ ఆంధ్ర : బాల వికాస సంస్థ సేవలు అభినందనీయమని సర్పంచ్ గుగ్గిళ్ళ వెంకటమ్మ వెంకన్న అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహాన్ పురం గ్రామంలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో దుస్స ఉమా భర్త దుస్స శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని

బాల వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవిలో బాటసారులు,ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం దోహదపడుతుందని అన్నారు. పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు. చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహ ఆర్డినేటర్ జజ్జూరి ఉపేంద్ర,గుగులోత్ కవిత,వార్డు సభ్యులు పోసాని జ్యోతి శ్రీను, అవిలయ్య,కొమురయ్య, వెంకన్న,గణేష్,వర్షిత్,రాకేష్, సైదులు, రామ్మూర్తి, లక్ష్మణ్, మహేష్, గ్రామ పెద్దలు, గ్రూప్ లీడర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చంపేటలో సొసైటీ ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభం

మంగపేట ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) : రిపోర్టర్ మండలంలో బుచ్చంపేట గ్రామంలో రైతు సేవ సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రన్ని పంచాయతి రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ముఖ్య అతిధిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం సోమయ్య మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా ధాన్యం కొనుగోలు సెంటర్ లో రైతులు అమ్ముకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క మంచి ఉద్దేశంతో గ్రామ గ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలు మంజూరు చేశారు రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు రైతులు ధాన్యం కొనుగోలు సెంటర్ లో ధాన్యాన్ని అమ్మినచో రెండు రోజులలో రైతుల అకౌంట్లో జమ అవుతాయి అని దళారులను రైతులు నమ్మి మోస పోకుండా ధాన్యం కొనుగోలు సెంటర్ లో అమ్మాలని రైతులకు పి ఆర్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సొసైటీ మాజీ చైర్మన్ తోట రమేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్



చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య పూజారి సురేందర్ భగవాన్ రెడ్డి గడ్డం శ్రీహరి ఎంపెల్లి సమ్మయ్య సామ మల్లారెడ్డి గడ్డం పరమేష్ కొంపెల్లి ముకుందరెడ్డి ఎడ్ల నరేష్ సోమ శ్రీనివాస్ రెడ్డి జంగం భాను పన్నాల కొండల్ రెడ్డి బంటు రాములు సెంటర్ ఇంచార్జి రాసకొండ సోమయ్య సామ రేణుక పన్నాల హేమలత లక్ష్మి పాల్గొన్నారు.

## కన్నెపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం -- డీజీపీ బి. శివధర్ రెడ్డి

బెల్లంపల్లి, ఏప్రిల్ 13 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలోని కన్నెపల్లిలో నూతనంగా నిర్మించిన అత్యాధునిక పోలీస్ స్టేషన్ భవనాన్ని తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి ప్రారంభించారు.

ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని నిర్మించినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మల్టీజోన్--× ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పాల్గొన్నారు.

డీజీపీకి అధికారులు ఘన స్వాగతం పలికారు.

పూజారులు పూర్ణకుంభంతో ఆతిథ్యం అందించగా, అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

తదుపరి నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని డీజీపీ ప్రారంభించి, ఎస్ఐ భాస్కర్ రావును కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ , సాంకేతికత వినియోగంతో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తామని, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కొత్త భవనం ద్వారా ప్రాంతంలో శాంతిభద్రతలు మరింత మెరుగవుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, సబ్ డివిజన్ సీఐలు శ్రీనివాస రావు, హనోక్, ఎన్. దేవయ్య, ఎస్సైలు నరేష్, గంగారాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనదారులు క్షేమంగా ఇంటికి చేరాలన్నదే పోలీసుల ఆకాంక్ష

**- ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్**

జన్నారం, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) : వాహనదారు లు క్షేమంగా ఇంటికి చేరాలన్నదే పోలీసుల ఆకాంక్ష అని జన్నారం ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ అన్నా రు. సోమవారం రోజున రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వాహనదారులకు ఆయన పలు సలహాలు ,సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మితిమీరిన వేగం ఎప్పటికైనా ప్రమాదక రమని అన్నారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్, ఫోర్ వీలర్ నడిపేవారు సిటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువీకరణ పత్రాలు వెంట పెట్టుకోవాలని తెలిపా రు. త్రిబుల్ రైడింగ్, మైనరులు వాహనాలు



నడ పటం నేరమని మైనర్లకు వాహనాలు ఇచ్చి ఇబ్బం దులు పడవద్దని సూచించారు. ప్రతి ఒక్క వాహన దారుడు క్షేమంగా ఇంటికి చేరాలన్నదే పోలీసుల ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీ స్ సిబ్బంది, పలువురు వాహనదారులు,ప్రజలు పాల్గొ న్నారు

# మంత్రి సీతక్క పై తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య**

మంగపేట ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ : మంగపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య మాట్లాడుతూ

బిఆర్ఎస్ పార్టీ అంటేనే సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ఆరోపణలు చేసే అవినీతి పార్టీ అణగారిన వర్గాల నుండి ఆదివాసీ కులం నుండి ఒక్కో మెట్టు ఎక్కుతూ నిత్యం ప్రజా సేవ చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించి మంత్రి అయిన సీతక్క ని చూసి ఓర్చుకోలేక బి ఆర్ ఎస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేయిస్తుంది

తెలంగాణ ఉద్యమ నాయకులు అని చెప్పే క్రిశాంక్ నువ్వు ఈ దొంగ



మాటలు ఎందుకు మాట్లాడుతున్నావు

కావాలని మంత్రి సీతక్క మీద అత్యుత్సాహం ప్రదర్శిస్తూ గత మార్చి నెల 17న అసత్య ఆరోపణలు చేసావు మంత్రి సీతక్క శాఖలో 8 కోట్ల అవినీతి అని మొదట చెప్పి ఇప్పుడేమో 30 కోట్ల అవినీతి అని చెప్తూ అవినీతి ఆరోపణలు చేస్తున్నావు

పదే పదే మంత్రి సీతక్క గురించి సామాజిక మాధ్యమాల్లో ప్రస్తావిస్తూ నిరాధారమైన ఆరోపణలు చేస్తూ సునుకానందం పొందుతున్నావు నీకు నిజంగా దమ్ముంటే కోర్టుకు వెళ్ళు, న్యాయపరంగా కొట్లాడు

అంతేకాని ఏది పడితే అది మాట్లాడి ఏ ఆధారం లేకుండా నిందలు వేసి మంత్రి సీతక్క కీర్తిని చెడగొడత అంటే ఊరుకోం, అని ఇది వరకే చెప్పినాం బరాబర్ అదే చేస్తాం మీ పెద్ద దొర చిన్న దొర చేసిన అక్రమాలను ఆధారాలతో సహా బయటపెడుతుందని ఓర్చుకోలేక కావాలని మంత్రి సీతక్క ని లక్ష్యంగా చేసుకొని సామాజిక మాధ్యమాల్లో అసత్య ఆరోపణలు చేయడమే మీ పనిగా పెట్టుకొని ఆమె ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారు అలాంటి మంత్రి సీతక్క నీ చిన్న దొర దగ్గర మెప్పుకోసం సిగ్గులేకుండా ఆరోపణలు చేయడం హీనాతి హీనం ఇంకోసారి మంత్రి సీతక్క ని లక్ష్యంగా చేసుకొని అవినీతి ఆరోపణలు చేస్తే చీరి చింతకు కడతాం ఖబర్దార్ క్రిశాంక్ అని అయ్యోరి యాణయ్య హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు కొంకితి సాంబశివరావు పూజారి సురేంద్రబాబు చింత పున్నారావు ఏంపెల్లి సమ్మయ్య తుడి భగవాన్ రెడ్డి చాదా మల్లయ్య ఎడ్ల నరేష్ బాసారికాని హరి కృష్ణ ఏంపెల్లి వీరస్వామి భూక్యా కుమార్ మూగల చంటి గద్దెల మురళి బోడ రామచందర్ పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం

### టాపర్లుగా నిలిచిన విద్యార్థులను సన్మానించిన సర్పంచ్ జంగిడి శ్రీనివాస్

మల్హర్, ఏప్రిల్ 13 విజన్ ఆంధ్ర : ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో మల్హర్ రావు మండలం, ఎడ్లపల్లి మోడల్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో తోట అలేఖ్య (927), మేనం శ్రీజ (961), యాదండ్ల అక్షిత (960), ఈగ శిరీష (960), యాదండ్ల శ్రీ విజ్ఞ (957) టాప్ మార్కులు సాధించగా.. ప్రథమ సంవత్సరంలో నరిగ కీర్తన (437), ఐలి శ్రీవిద్య (431), బాల్నే హరీష్ (427), చప్పిడి రవి త్రివేణి (392), అశ్రీత (392) టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ పూర్ణచందర్రావు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. గ్రామీణ విద్యార్థులు ఇలాంటి ఫలితాలు సాధించడం గర్వకారణమని సర్పంచ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల రమేష్, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆర్యవైశ్య నూతన అధ్యక్షుని సన్మానించిన ఆర్యవైశ్యులు



బాన్సువాడ ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర). తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్యుల నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మరవాది లక్ష్మీనారాయణ సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాత బాలకృష్ణ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఆర్యవైశ్యుల ను అన్ని విధాలుగా ఆదుకుంటూ వారికి కష్టకాలం లో ఎల్లవేళలా అండగా ఉండాలని ఆయన సూచించారు. ఆర్యవైశ్యులు రాజకీయపరంగా ఇంకా ముందుకు ఎదగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్యవైశ్యులు తెలిపారు. ఎన్నికైన సందర్భం గా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్, కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు పాత బాలకృష్ణ , మాజీ జిల్లా కోశాధికారి తుప్తి, నాగరాజు సన్మానించడం జరిగింది.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

### -శభాష్ నగర్‌లో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ జంగిడి శ్రీనివాస్

మల్హర్, ఏప్రిల్ 13 విజన్ ఆంధ్ర :మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శభాష్ నగర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని అర్హులైన కూలీలందరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవి దృష్ట్యా కూలీలకు పని ప్రదేశంలో అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఏపీవో హరీష్, సర్పంచ్ గ్రామ ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలు, జాబ్ కార్డ్ ప్రాముఖ్యత, వేతనాల చెల్లింపు ప్రక్రియ గురించి క్షుణ్ణంగా వివరించారు. కూలీలు ప్రభుత్వం నిర్దేశించిన పని దినాలను పూర్తి చేసి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీ వేల్పుల రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ శైలజ, పంచాయతీ కార్యదర్శి, కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీపాద సేవలు చిరస్మరణీయం

కాటారం, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ సభాపతి గా వ్యవహరించిన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి కార్యక్రమం ఊరూరా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పలు విభాగాలకు చెందిన పార్టీ శ్రేణులు శ్రీపాదరావు విగ్రహాలకు , చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మహానేత దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా కాటారం మండలంలో ఘన నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అపార సేవలందించిన గొప్ప నాయకుడు, మంథని ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా కాటారం మండలంలోని బస్వాపూర్ గ్రామం వద్ద, కాటారం మండల కేంద్రం గారేపల్లి లో శ్రీపాదరావు విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, శ్రీపాద రావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన అరుదైన నాయకుడని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతూ, అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన సేవలు మంథని ప్రాంత అభివృద్ధికి బలమైన పునాది వేసిన విషయాన్ని మననం చేసుకున్నారు.

అలాగే ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఆయన కుమారుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్ర ప్రభుత్వంలో ఐ టి మంత్రిగా సేవలందిస్తూ ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక చిన్న కుమారుడు దుద్దిళ్ల శ్రీను బాబు పీ సీ సీ ప్రధాన కార్యదర్శి హోదాలో ఎల్లప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

శ్రీపాద రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, ప్రజలకు సేవ చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని నాయకులు స్పష్టం చేశారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తామని సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర , జిల్లా, మండల, గ్రామ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీపాద రావుకు ఘన నివాళులు అర్పించా

# బస్తీ సమస్యల పరిష్కారమే ధ్యేయం

### - మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి

### - రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై స్థానికులతో ముఖాముఖి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దేవేందర్ నగర్ కట్ట మైసమ్మ బస్తీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, గాజుల రామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి స్పష్టం చేశారు. సోమవారం బస్తీలో పర్యటించిన ఆయన, స్థానిక ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

ప్రజా సమస్యలే అజెండాగా పాదయాత్ర:

బస్తీలోని ప్రతి గల్లీలో పర్యటించిన శేషగిరి కి స్థానికులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ముఖ్యంగా:

అస్తవ్యస్తంగా మారిన అంతర్గత రహదారులు (రోడ్లు),

మురుగునీరు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతున్న డ్రైనేజీ వ్యవస్థ,

వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా రావుల శేషగిరి మాట్లాడుతూ.. స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్లే బస్తీల్లో మౌలిక సదుపాయాలు కుంటుపడ్డాయని విమర్శించారు. బస్తీ ప్రజల కష్టాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారమయ్యే వరకు పోరాడతానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ ఎప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పాదయాత్ర, చర్చా కార్యక్రమంలో బీజేపీ నాయకులు మురళీకృష్ణ, జోగారావు, రమేష్, శ్రీకాంత్ తో పాటు బస్తీ వాసులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బస్తీ అభివృద్ధికి శేషగిరి చూపుతున్న చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం గ్రామపంచాయతీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం గ్రామపంచాయతీలో

### - ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంలో

### రోడ్డు భద్రత మనందరి భద్రత.ఎస్ఐ మేడ ప్రసాద్.

### -మండలంలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమాలు.లి

### -ప్రజలకు భద్రత నియమాలు అవసరం.

బూర్గంపాడు మండల ప్రతినిధి ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర ) : రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా మండలంలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బూర్గంపహాడ్ ఎస్ఐ మేడ ప్రసాద్ అన్నారు. అరైవ్ అంటే ఇంట్లో నుంచి ఎలా వెళ్లామో... అలైవ్ అంటే అదేవిధంగా సురక్షితంగా ఇంటికి రావడం అని వివరించారు.

లిప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలి లో భాగంగా నేటి నుండి అనగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 'అరైవ్-అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్థానిక ాౌ మేడ ప్రసాద్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని అన్నారు, కావున ప్రజలకు అవగాహన లోపం కారణమే దీనికి నిదర్శనం అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించడం అవసరం అని, గ్రామంలో ప్రమాదాలకు నిలయంగా ఉన్న ప్రదేశాల్లో గుంతలను తాత్కాలికంగా పూడ్చి,మూలమలుపుల వద్ద పెరిగే చెట్లను వాటి పొదలను గ్రామ పంచాయతీ తరపు తొలగించాలని స్థానిక ాౌ మేడ ప్రసాద్ బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు ను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, ట్రైని ఎస్ఐ దేవ్ సింగ్, డిప్యూటీ తహసిల్దార్ సమ్మయ్య, పంచాయతీ ఈఓ బర్ల ప్రభాకర్ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు అదేవిధంగా గ్రామ పెద్దలు అడ్వకేట్ భజన సతీష్ కుమార్,యువ నాయకులు భజన ప్రసాద్ కుమార్, ఎడమకంటి సుధాకర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామ యువత, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## టేకులబస్తి 15వ వార్డులో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

బెల్లంపల్లి, ఏప్రిల్ 13 విజన్ ఆంధ్ర :బెల్లంపల్లి పట్టణం టేకులబస్తి 15వ వార్డులో కౌన్సిలర్ చింతల వసంత ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
బెల్లంపల్లి 1టౌన్ హెడ్ కానిస్టేబుల్ కె. జ్యోతి సమక్షంలో ప్రజల చేత రోడ్డు భద్రతపై ప్రమాణం చేయించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రతి వాహనదారుడు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని అధికారులు సూచించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నీలం మధు ముదిరాజ్

దౌల్తాబాద్ ఏప్రిల్ 13 విజన్ ఆంధ్ర : దౌల్తాబాద్: కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ తన నివాసం గోకఫసాల్ వాద్ గ్రామం నూతన దంపతులను నీల మధు ముదిరాజ్ ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డీ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లమ్మ, హన్మంత్ ముదిరాజ్, నరసింహులు ముదిరాజ్, రంజిత్ ముదిరాజ్ , కూర వెంకటయ్య ముదిరాజ్,అనంతయ్య, మొగుళప్ప, నాగప్ప, మహిపాల్, షకీల్, మాధవ రెడ్డి,మద్దూరు సాయిలు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో మెరిసిన తాడిచెర్ల కళాశాల అణిముత్యాలు

### - మాజీ ఎంపిపి మలహాల్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

మల్హర్, ఏప్రిల్ 12 విజన్ ఆంధ్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో మల్హర్ మండలం తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ముఖ్యంగా పన్నాల సాత్విక (ఎంపిసి ఫస్ట్ ఇయర్) 470కి 466 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో ముడితనపెల్లి అభినవ్: 448/470 కళాశాల ద్వితీయ స్థానంలో నిలిచాడు. సెకండ్ ఇయర్ ఎంపీసీ లో రామిడి అనూష: 974/1000 (కళాశాల టాపర్ – సెకండ్ ఇయర్) రామిడి సిరి చందన: 971/1000 ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ సంస్థలకు ధీటుగా రాణించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను మరియు అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి స్వామి ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, నాయకులు అర్ని ఉదయ్ పటేల్, ఎండి అజ్మత్ అలీ, రామిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్వేర్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

### - ఇంచార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్ కు వినతి పత్రం



అందోల్ ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రమైన చిల్వేర్ గ్రామంలో ఉన్న జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు ప్రభుత్వం ద్వారామంజూరైన అన్ని రకాల గ్రాంట్స్ నిధులు పాఠశాల యాజమాన్యం దుర్వినియోగం చేస్తున్నట్లు సోమవారం ప్రజావాణిలో ఇంచార్జ్ ఎంపీడీవో చంద్రశేఖర్ కు గ్రామస్తులందరూ కలిసి వినతి పత్రం అందజేశారు. బడుగు బలహీనత విద్యార్థులకు అందించాల్సిన అన్ని రకాల గ్రాంట్స్ అందించకుండా వారే డబ్బులు స్వాహా చేస్తున్నట్లు గ్రామస్తులు వినతి పత్రం ద్వారా తెలిపారు.బాలికల ఆత్మ రక్షణ గురించి కరాటా నేర్పించడానికి వచ్చిన డబ్బులను డ్రా చేసుకొని వారి సొంత ప్రయోజనాలకు వాడుకున్నారు.అదేవిధంగా గతంలో విద్యార్థిని విద్యార్థుల దగ్గర నుండి ప్రొఫైల్ యూనిఫామ్ కోసం ఒక్కొక్క విద్యార్థిని విద్యార్థుల నుండి సుమారు 300 రూపాయలు వసూలు చేసినట్లు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన తెలిపారు.ఈ విషయాన్ని విచారణ చేసి ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులు దుర్వినియోగం చేసిన పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకొని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో కే.నర్సింలు గౌడ్ , కే. కృష్ణ , ప్రవీణ్ , ప్రకాష్ తదితరులు ఉన్నారు

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం --

### - ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



బెల్లంపల్లి, ఏప్రిల్ 13 విజన్ ఆంధ్ర పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరుస్తున్నామని గడ్డం వినోద్ వెంకటస్వామి పేర్కొన్నారు.
సోమవారం నెన్నల్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో మిట్ట రామక్క--బుచ్చయ్య దంపతులు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షలతో నిర్మించుకున్న కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశం నిర్వహించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమని, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి నివాసం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు.
అనంతరం నెన్నల్ మండల కేంద్రంలోని ఆరో వార్డులో నూతన బోర్వెల్ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.
అనంతరం ,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 59 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ పథకాల కింద రూ.59,06,844 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.
ఈ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా అమ్మాయిల వివాహాల సమయంలో ఆర్థిక భారం తగ్గించడమే ప్రధాన ఉద్దేశ్యమని ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేర్కొన్నారు.
అలాగే నెన్నల్ గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ తోట సుజాత శ్రీనివాస్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్లో మెరిసిన విద్యార్థినికి సన్మానం

విజన్ అంధ్ర : ఏప్రిల్ 13 బైంసా : ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో అత్యున్నత ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా కుంటాల మండలం కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు సట్ల శ్రీనివాస్ కూతురు స్పందనకు బైంసా డివిజన్ ఆర్ఎంపి అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు, స్పందన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించి ప్రతిభ చాటారు, ఈ సందర్భంగా బైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్ మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని విద్యార్థినికి సూచించారు, ఈ విద్యార్థినికి శాలువాతో సన్మానించి బొకే కరించి శుభాకాంక్షలు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో కుంటాల మండల ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, బైంసా మండల ఉపాధ్యక్షులు సునీల్, సిందే సురేష్, తుకారం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

## విశ్వనాథపల్లి ఎత్తిపోతల పథకాన్ని పున ప్రారంభించండి.....

### జిల్లా మంత్రులు రైతుల ఆవేదనను ఆలకించండి...

కారేపల్లి,ఏప్రిల్ 13(విజన్ ఆంధ్ర) కారేపల్లి మండల పరిధిలోనీ విశ్వనాథపల్లి గ్రామంలో గల ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా తయారయింది.దీంతో ఎత్తిపోతల పక్కన కింద ఉన్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని,జిల్లా మంత్రులు రైతుల మొరను ఆలకించి ఎత్తిపోతల పునర్నిర్మాణ పనులను చేపట్టాలని జిల్లా మంత్రులను రైతులు వేడుకుంటున్నారు.2000లో విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బుగ్గ వాగు సమీపంలో సుమారు 12 లక్షల 32 వేల రూపాయల వ్యయంతో ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేశారు.అప్పటి రాజ్యసభ సభ్యులు ఎలమంచిలి రాధాకృష్ణమూర్తి తన వాటా నిధులుగా 7.12 / డి ఆర్ డి ఏ ద్వారా 5.20 లక్షలు రూపాయలతో ఈ ఎత్తిపోతల పథకాన్ని ఏర్పాటు చేసి ఎలమంచిలి రాధాకృష్ణ, అప్పటి సుజాతనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.107 మంది రైతులకు సంబంధించిన 200 ఎకరాలకు పైగా మాగాన్ని భూమి సాగులోకి వచ్చింది.మూడు చెరువులు ఈ ఎత్తిపోతల ద్వారా నింపి వాటి కిందనే ఉన్న పంట పొలాలను రైతులు



కొంతకాలం పండించుకున్నారు.అయితే కొంతకాలం తర్వాత ఎత్తిపోతల పథకానికి సంబంధించిన విద్యుత్ మోటర్లు తరచుగా మరమ్మతులకు చేరుకోవడంతో వాటిని పట్టించుకోకుండా రైతులు వదిలేశారు.దీంతో ఎత్తిపోతల పథకం పూర్తిగా నిరుపయోగమైంది.ఆ మూడు చెరువుల కింద ఉన్న 200 ఎకరాలు భూములు కేవలం ఒక పంటకే పరిమితమై పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రైతుల మొరను పరిగణంలోకి తీసుకొని ఎత్తిపోతల పథకానికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి అందుబాటులో తేవాలని కోరుతున్నారు.20 హెచ్ పి సామర్థ్యం గల మోటార్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించకపోయారని,రైతులు తెలిపారు.ఈ విషయమై సోమవారం గ్రామ సర్పంచ్ ఇస్లావత్ రాజు ఆధ్వర్యంలో రైతుల బృందం సంబంధిత ఎత్తిపోతల పథకాన్ని సంబంధించిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఇస్లావత్ రాజు మాట్లాడుతూ రైతుల ఆవేదనను అర్థం చేసుకొని సంబంధిత మంత్రులు ఎత్తిపోతలకు సంబంధించిన విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేయించి,రైతులకు అందుబాటులో తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఎత్తిపోతలకు సమీపంలో చెక్ డాం ఏర్పాటు చేయడంతో చెరువులను నింపేందుకు అవసరమైన నీటి నిల్వ ఉన్నాయని,తక్షణమే మోటర్ ఏర్పాటు చేసి రైతుల పంట భూములు సాగులోకి తీసుకురావాలని రైతులు,సర్పంచు కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో డా. బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి

కొడంగల్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో ఈరోజు కళాశాల ఎన్. ఎస్. ఎస్ యూనిట్లు మరియు రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పునాదియైన, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి ప్రజాస్వామ్యానికి ఊపిరిలూదిన మహనీయుడు డా. బి. ఆర్. అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల పరిరక్షణకు మరియు సామాజిక న్యాయ సాధనకు అనేక పరిరక్షణలున్నాయన్నారు. ఆర్టికల్ 14 సమానత్వాన్ని, ఆర్టికల్ 15 వివక్ష నిర్మూలనను, ఆర్టికల్ 17 అంటరానితనం నిషేదాన్ని, ఆర్టికల్ 21 వ్యక్తిగత స్వేచ్ఛను, ఆర్థికల్స్ 25–28 మత స్వాతంత్ర్యాన్ని భారత పౌరులకు కల్గిస్తాయన్నారు. వ్యక్తి ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినపుడు ఆర్టికల్ 32 లేదా రాజ్యాంగ పరిహార హక్కు ద్వారా సుప్రీంకోర్టులో సాధించవచ్చునన్నారు. అందువల్లనే డా. బి. ఆర్. అంబేద్కర్ ఈ హక్కును రాజ్యాంగానికి గుండె మరియు ఆత్మ గా పేర్కొన్నారన్నారు. అంబేద్కర్ సామాజిక సమానత్వం, కుల నిర్మూలన, మహిళా సాధికారత, మరియు అణగారిన వర్గాల విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాల విముక్తికి, సామాజిక న్యాయం మరియు సమానత్వ సాధనకు "విద్య నేర్వండి, పోరాటం చేయండి, సంఘటితం అవ్వండి" అను గొప్ప పిలుపునిచ్చారన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగానికి అనుగుణంగా నడుచుకొని రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ. క్యూ. ఎ. సి కోఆర్డినేటర్ టి. రాంబాబు, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం అధికారి డా. ఇ. సోమ్లా, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు యం. నారాయణ ఇతర అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## పెన్నహోబిలం హుండీ ఆదాయం రూ. 28లక్షల 66 వేలు

ఉరవకొండ ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర ): ఉరవకొండ మండలం పరిధిలోని పెన్నాహోబిలంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీలను కమిటీ ఆధ్వర్యంలో లెక్కించగా 28 లక్షల 66వేల 338 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భం గా రమేష్ బాబు మాట్లాడుతూ ఆలయ పర్యవేక్షక అధికారి మల్లికార్జున ప్రసాద్, ఉరవకొండ పోలీసు సిబ్బంది, కెనరా బ్యాంక్ అధికారుల సమక్షంలో హుండీని క్షుణ్ణంగా లెక్కించడం జరిగిందని సమకూరిన ఆదాయాన్ని బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఈవో స్పష్టం చేశారు. ఆలయ చైర్మన్ నాగరాజు కమిటీ మెంబర్లు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి – ఎస్సై పోచయ్య

**- ప్రభుత్వం ఆదేశాలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ సభల్లో అలైవ్ -అలయ్ కార్యక్రమం**

అందోల్ /మెదక్ ఏప్రిల్13 (విజన్ ఆంధ్ర ): రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని గ్రామ సభల్లో నిర్వహించిన అలైవ్ -అలయ్ కార్యక్రమంలో రేగోడు ఎస్సై పోచయ్య సూచించారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మండలం లోని అన్ని గ్రామాల గ్రామ సభల్లో అలైవ్ -అలయ్ కార్యక్రమం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మర్పల్లిలో సోమవారం రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కార్యక్రమంలో ఎస్సై పోచయ్య పాల్గొన్నారు.ఎస్సై మాట్లాడుతూ ప్రతీరోజు రోడ్డు నియమ నిబంధనలు పాటిస్తూ సంవత్సరాంతం ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపాలన్నారు. ఆటో డ్రైవర్లు సమయపాలన



పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లను ఉప యోగించొద్దని, ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు.అనంతరం గ్రామ సభలో అధికారులు, ప్రజలచే రోడ్డు భద్రతకు సంబందించిన ప్రతిజ్ఞ పునారు.ఇతర వాహనాలను ఓవర్‌టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు.వాహనదారులు ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని చెప్పారు.

## కౌకుంట్ల లో పోషణ పక్వాడ కార్యక్రమం

ఉరవకొండ ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర): ఉరవకొండ మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో సోమవారం ఉరవకొండ సిడిపిఓ శ్రీదేవి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పోషకాహారం ప్రాముఖ్యతపై ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల స్థితిగతులపై పిల్లల తల్లిదండ్రులకు గ్రామ వాసులకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబంలోనూ పోషకాహారంతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం అలవాటు చేసుకోవాలని శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ అంగన్వాడి కార్యకర్తలు సునీత, భారతి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం



స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 13, (విజన్ ఆంధ్ర) : స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం శివునిపల్లిలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిటీ హాల్ లో మాజీ అధ్యక్షులు భూర్ల శంకర్, చెన్నూరి వెంకటేశ్వర్లు, సంఘ సభ్యుల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు చిక్కుడు రమేష్, ఉపాధ్యక్షుడు చెన్నూరి వేణు (బోరింగ్), కార్యదర్శి పిట్టల అశోక్, డైరెక్టర్లు నీల రాజు, భూర్ల శ్రీనివాస్, గోరంతల చంద్రు, వెయ్యి సోమయ్య,

పిట్టల వెంకటేశ్వర్లు (మద్దెల),

కొండ రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా అధ్యక్షుడు చిక్కుడు రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాన్ని బలోపేతం చేస్తానని అన్నారు. మత్స్య కార్మికుల సమస్యల సాధనకు కృషిచేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీని పలువురు అభినందించారు.

## కొర్వోల్ పాఠశాలలో అంబేద్కర్ జయంతి ముందస్తు వేడుకలు ఘనంగా

చౌటకూర్ ఏప్రిల్ 13 ( విజన్ ఆంధ్ర) :– చౌటకూర్ మండలంలోని కొర్వోల్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) సందర్భంగా, కొర్వోల్ పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల స్మరణార్థం ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిపించారు. స్టేజ్‌పై పాటలు, ఉపన్యాసాలు అనర్గళంగా ఇంగ్లీష్‌లో మహనీయుల గొప్పతనాన్ని చాటుకుని అందరినీ మెప్పించారు. ఇది మనందరికీ గర్వకారణం.ఈ చిన్నారులను ప్రోత్సహించేందుకు ఏప్రిల్ 14న బహుమతి ప్రదానోత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీహరి, వార్డు మెంబర్లు మచ్చేందర్, ధవలాపురం ప్రభు, మమత, కొర్వోల్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బేగరి మహిపాల్, మన్నే సుధాకర్, అలగే ప్రైమరీ స్కూల్ ఢ హై స్కూల్ హెడ్‌మాస్టర్‌లు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్ట్ సేఫ్టీ పనులు వేగంగా పూర్తి చేయాలి

**- మరో యాభై ఏండ్లు ప్రాజెక్ట్ పటిష్ఠంగా ఉంటుంది**

**- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**- సింగూర్ గురుకుల పాఠశాల సందర్శన**

**- విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, స్పోర్ట్స్ ఫెసిలిటీలు కల్పించాలని మంత్రి ఆదేశం**

చౌటకూర్ ఏప్రిల్ 13( విజన్ ఆంధ్ర) :– పుల్కల్ మండలం పరిధిలోని సింగూరు ప్రాజెక్ట్ రివిట్ మెంట్, కెనాల్ సీసీ లైనింగ్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను త్వరిగతిన పనులు పూర్తి చేయాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంబందిత అధికారులను అదేశించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూర్ ప్రాజెక్ట్ అనకట్ట రివిట్ మెంట్, కెనాల్ సీసీ లైనింగ్, ఇంటిగ్రేటేట్ నిర్మాణ పనులను పరిశీలించారు.

అనంతరం ఇరిగేషన్, టూరిజం శాఖల ఆధికారులతో ప్రాజెక్ట్ వద్ద ఇరిగేషన్ కార్యలయంలో సమిక్ష సమావేశం నిర్వహించారు. మరో యాబై ఏండ్ల వరకు ప్రాజెక్ట్ పటిష్ఠంగా ఉండే విదంగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిబంధనల మేరకు నిర్మాణ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రాజెక్టులోని ఐలాండ్ అభివృద్ధి కోసం బోటింగ్, పార్కులు, గార్డెన్ సుందరీకరణ, కాటేజిల నిర్మాణం, రెస్టారెంట్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాట్లపై ఇరిగేషన్, టూరిజం అధికారులతో జాయింట్ మీటింగ్ నిర్వహించారు. పెద్దారెడ్డిపేట లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాడానికి డీపీఆర్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సింగూర్ రేషిడెన్సియాల్ స్కూల్ సందర్శంచి విధ్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్ ఫెసిలిటీస్ కల్పన కు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ , చౌటకూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు దుర్గరెడ్డి, నత్తి దశరత్, ఉపాధ్యక్షుడు తలారి అంజయ్య, నాయకులు రాంచంద్రరెడ్డి, సుభాష్ రెడ్డి, లక్మారెడ్డి, గోవర్ధన్ ముధిరాజ్, మంతూర్ గోపాల్, సింగూర్ సర్పంచ్ శ్రీనివాస్ ముధిరాజ్, తదితరులు ఉన్నారు.



# చౌటకూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

– మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, సర్పంచ్ పార్కలా రామ్ రెడ్డి చేతుల మీదుగా

చౌటకూర్ ఏప్రిల్ 13( విజన్ ఆంధ్ర) :-చౌటకూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు మండలంలోని అదే గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, సర్పంచ్ పార్కలా రామ్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. 8 మందికి మొత్తం 4.20 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేయబడ్డాయి. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు ప్రజల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం గట్టి ఆసరాగా మారిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుభాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వర్కల రమేష్, ఉపాధ్యక్షుడు రామ గౌడ్, వార్డు మెంబర్లు చక్రపాణి, లక్ష్మయ్య, మొగులయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వైన్స్ డే సందర్భంగా ఈవిధ సమస్యలపై 13 అర్జీలు

బంగారు పాల్యం ఏప్రిల్ 13 విజన్ ఆంధ్ర ప్రతినిధి బంగారుపాలెం తాసిల్దార్ కార్యాలయంలో ఈరోజు గ్రీన్ వైన్స్ డే సందర్భంగా ఈవిధ సమస్యలపై 13 అర్జీలు వచ్చినట్లు బంగారుపాళ్యం తాసిల్దార్ షబ్బీర్ భాషా తెలియజేశారు ముఖ్యంగా మండల పరిధిలోని డీకేటి పట్టాల పైన ఆరు సమస్యలు వింటి పట్టాల పైన ఈవిధ సమస్యల పైన ఏడు అర్జీలు వచ్చినట్లు అలాగే వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు ముఖ్యంగా మండలంలోని సమస్యలపై వెంటనే పరిష్కరించు పరిష్కరించినట్లు వీఆర్వోలను అలాగే గ్రామ సర్వేలను ప్రజల నుండి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచనలు ఇచ్చారు మండలంలోని చౌక దుకాణం డీలర్లు సమయపాలన పాటించాలని అలాగే వృద్ధులకు వికలాంగులకు ఇంటి దగ్గరకే నిత్యవసర వస్తువులు చేర్చాలని ఆయన చౌక దుకాణం డీలర్లకు ఆదేశాలు ఇచ్చాడు ఇప్పటివరకు మండలంలో గ్రీవెన్స్ డే వచ్చిన అర్జీలను అన్నియు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు



# యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసన్న పాదాల చెంత దినదిన అభివృద్ధి చెందిన మున్నూరు కాపు నిత్య అన్నదాన సత్రం

## - వచ్చే ఆదివారం అంగరంగ వైభవంగా జరగబోతున్న శ్రీ లక్ష్మీ నరసింహుని కళ్యాణోత్సవం



విజన్ ఆంధ్ర (13) హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పాదాల చెంత మున్నూరు కాపు, కాపు సత్ర భవనమును తెలుగు రాష్ట్రాల లో ఉన్నటువంటి మున్నూరు కాపు, కాపు కుటుంబాలకు అందించాలనే ఉద్దేశంతో, తొలి తెలంగాణ శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యా సాగర్ కార్య దీక్షలో భాగ స్వాములై, మున్నూరు కాపు, కాపు కుటుంబాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, సామాజిక సేవకులతో 2012 సంవత్సరంలో ఒక హంపింగ్ సొసైటీ గా ఏర్పడి రెండు ఎకరాల భూమిని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి మున్నూరు కాపు, కాపు నిత్యాన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ను, తెలంగాణ తొలి శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ తో పాటు మరో 9మంది ఫౌండర్ ట్రస్టీలు గా ఏర్పడి రిజిస్ట్రేషన్ చేసి పూర్తి బాధ్యతలు తీసుకున్నారు, ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేంద్ర మంత్రి గా ఉన్న పల్లంరాజు, ఆనాటి తిరుమల తిరుపతి దేవస్థాన చైర్మన్ చిత్తూరు ఎంపీ, ఆది కేశవులు నాయుడు, ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నటువంటి మున్నూరు కాపు, కాపు కుటుంబాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 2012లో యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి పాదాల కింద తీసుకున్నటు వంటి భూమిలో భూమి పూజ చేసి, 2021 సంవత్సరంలో 100 గదులు, రెండు మినీ బ్యాంకేట్ హాల్స్, సుమారు ఎనిమిది వందల మందికి సరిపడే కళ్యాణ మండపం నిత్య అన్నదాన సత్రంనీ 2021 సంవత్సరముల ప్రారంభించి, సేవలోకి తీసుకు వచ్చారు, మొదటి నుండి ప్రతిపక్ష, స్వపక్షాలలో అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తిగా తొలి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గా అగ్రతాంబూలం అందుకున్న, తెలంగాణ శాసన మండలి మాజీ చైర్మన్, ఇప్పటి శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి మున్నూరు కాపు, కాపు నిత్య అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నేతి విద్యాసాగర్ నేతృత్వంలో 36 మంది ట్రస్టు సభ్యుల సహకారంతో దినదిన అభివృద్ధి కాంచి, వచ్చే ఆదివారం సుమారు 5000 మందితో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి లోక కళ్యాణం, విశ్వశాంతి మహా యజ్ఞం, అన్నప్రసాద విస్తరణను అద్భుతంగా నిర్వహించ బోతున్నామని నిర్వాహకులు తెలిపారు, ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లక్ష్మీ నరసింహుని కృపా కటక్షాలను పొందాలని కోరారు

# ఆసుపత్రులకు చేరిస్తే పారితోషికం

**ప్రతి ఒక్కరూ కుటుంబ రక్షణ కోసం రహదారి నిబంధనలు పాటించాలి..**

**పోలీసుల ఆధ్వర్యంలో ఆరైవ్, అలైవ్**

**సిపి గౌస్ అలం...**

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 11)

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులను క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకొని కాపాడి ఆసుపత్రుల్లో చేర్పిస్తే ప్రభుత్వం ఆధ్వర్యంలో పారితోషికాలు, సన్మానాలు చేయడం జరుగుతుందని కరీంనగర్ సిపి గౌస్ ఆలం అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, మొలంగూర్, నల్ల వెంకయ్య పల్లె గ్రామపంచాయతీ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు, కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆరైవ్ అలైవ్ రోడ్డు సేఫ్టీ, భద్రంగా ఇంటికి చేరుకో కార్యక్రమాన్ని నిర్వహించి మండల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలా మాట్లాడుతూ ప్రజా రక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా ప్రతి గ్రామాల్లో రోడ్ సేఫ్టీ వీడియోలను చిత్రీకరించినట్లు పేర్కొన్నారు. రోడ్ సేఫ్టీ, ప్రాణాల రక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చిత్రీకరించిన వీడియోలను ప్రతి గ్రామంలో ఆయా గ్రామం కమిటీలుగా ఏర్పడిన గ్రామ సర్పంచులు ప్రదర్శించి, రోడ్డు ప్రమాదాల నివారణకు తమ వంతు కృషి చేయాలన్నారు. ప్రతి వాహనదారుడు రహదారి ప్రమాదాల నివారణ కోసం, రహదారి నియమ నిబంధనలను తప్పక పాటించి క్షేమంగా తమ ఇండ్లకు చేరుకోవాలని సూచించారు. వాహనదారులు ఎలిమెంట్ సీట్ బెల్ట్ తప్పక వాడాలని ఆదేశించారు. కేశవపట్నం ఎస్సై శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను, డ్రైవర్ దుస్తులను అందించి, సర్పంచులను, రహదారి నిబంధనలు పాటించిన వ్యక్తులను అందజేసినట్లు పేర్కొన్నారు. రహదారి ప్రమాదంల గాయపడిన వ్యక్తులను, క్షణాల్లో ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కాపాడి ఆసుపత్రులకు తరలించిన వ్యక్తులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక్క రోడ్డు ప్రమాదంలో సేవలందించిన వ్యక్తికి 25వేల రూపాయల చొప్పున, సంవత్సర కాలంలో ఐదు సార్లు రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తులను కాపాడిన వ్యక్తులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో సంవత్సర కాలంలో 1 లక్ష, 25 వేల నగదు అందించి ప్రభుత్వం ఆధ్వర్యంలో కాపాడిన వ్యక్తిని గుర్తించి సన్మానం చేయడం జరుగుతుందని, ఇలాంటి పోలీస్ కేసులు నమోదు చేయడం జరగదని, స్వచ్ఛందంగా సేవాభావంతో ముందుకు వచ్చి రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులను కాపాడాలని యువతకు సిపి గౌస్ ఆలం సూచించారు. ఈ కార్యక్రమంలో మొలంగూర్ సర్పంచ్ పూదరి రాజు, ఉప సర్పంచ్ దండు రాజేష్, నల్ల వెంకయ్య పల్లె సర్పంచ్ మేడుదుల నాగలక్ష్మి ఐలయ్య, ఉప సర్పంచ్ పొద్దుటూరి కొండారడ్డి, హుజురాబాద్ ఏసిపి వి మాధవి, రూరల్ సిఐ పులి వెంకట్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు, ప్రజలు, ఆటో డ్రైవర్లు వాహనదారులు, పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలి..!

**-అబ్బాయిపాలెం గ్రామ సభలో**

**--జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి..**

మరిపెడ , విజన్ ఆంధ్ర : ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెండు సంవత్సరాల మూడు నెలలు ప్రజాపాలన పూర్తిచేసుకుని. ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చే విధంగా ముందుకు సాగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ పంచాయతీ లో

ప్రజా పాలనలో భాగంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం లో అబ్బాయి పాలెం సర్పంచ్ బోడ సోమన్న అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో బి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్న సభలో యుగంధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఆర్థిక సమస్యలను అధిగమిస్తూ గత పాలకుల పాలల్లో జరిగిన లోపాలను సవరించుకొని సంక్షేమం అభివృద్ధి పేరుతో ఎక్కడ రాజీ పడకుండా మన ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని యుగంధర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మేము పాలకులము కాదు సేవకులము అంటూ ప్రజల వద్దకు వెళ్లి అధికారులతో ప్రజలతో కలిసి ప్రజా పరిపాలన ముందుకు సాగుతుందన్నారు. ఈ క్రమంలో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి ఫలాలు ప్రజలకు దక్కే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో బి వేణుగోపాల్ రెడ్డి, ఈ సభ కంటే ముందు ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామ సభకు వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ సోమన్న, ఉపసర్పంచ్ ఎస్ కె షరీఫ్, పంచాయతీ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి, వార్డు సభ్యులు నందిపాటి ఉప్పలమ్మ, పుట్టబంతి సుజాత, ఉపేందర్, గ్రామస్తులు జిన్న లచ్చయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, కరోబార్ అలువాల యాదగిరి, వివో అధ్యక్షురాలు ఎస్ కె చాందిని, హెల్త్ సబ్ సెంటర్ ఇన్చార్జి సిహెచ్ రజిత, అంగన్వాడి టీచర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాల వికాస సేవలు అభినందనీయం..

## -బురహాన్ పురం సర్పంచ్ గుగ్గిళ్ళ వెంకటమ్మ వెంకన్న..

## -బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..

మరిపెడ , విజన్ ఆంధ్ర : బాల వికాస సంస్థ సేవలు అభినందనీయమని సర్పంచ్ గుగ్గిళ్ళ వెంకటమ్మ వెంకన్న అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బురహాన్ పురం గ్రామంలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో దుస్స ఉమా భర్త దుస్స శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాల వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవిలో బాటసారులు,ప్రయాణికులు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం దోహదపడుతుందని అన్నారు.పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని అన్నారు.చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సహ ఆర్డినేటర్ జజ్జూరి ఉపేంద్ర,గుగులోత్ కవిత,వార్డు సభ్యులు పోసాని జ్యోతి శ్రీను, అవిలయ్య,కొమురయ్య, వెంకన్న,గణేష్,వర్షిత్,రాకేష్, సైదులు, రామ్మూర్తి, లక్ష్మణ్, మహేష్, గ్రామ పెద్దలు, గ్రూప్ లీడర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళికేరి

నిజామాబాద్, ఏప్రిల్ 13 :( విజన్ ఆంధ్ర )జన గణనలో భాగంగా చేపట్టనున్న హౌస్ లిస్టింగ్ (ఇండ్ల గణన) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జన గణన తెలంగాణ రాష్ట్ర సంచాలకులు భారతి హోళికేరి అన్నారు.

సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఇండ్ల గణన కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జనగణన కార్యక్రమంలో భాగంగా మే 11వ తేదీ నుండి నిర్వహించే ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్ లను రూపొందించాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేయాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు క్షేత్ర స్థాయిలో పక్కాగా పర్యవేక్షించాలని, ఇండ్ల గణన, జనగణన జాబితా ప్రకారం అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో దోహదపడతాయని తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, హౌస్ లిస్టింగ్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఇండ్ల గణన కోసం ఆరు మండలాలు మినహా జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల సరిహద్దుల నిర్ధారణ పూర్తయ్యిందని, మిగిలిపోయిన మండలాల్లోనూ 15వ తేదీ నాటికి పూర్తి చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ముగిసిన'పది' పరీక్షలు

చారకొండ,ఏప్రిల్ 13(విజన్ ఆంధ్ర ) చారకొండ మండల కేంద్రంలో పది పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మార్చి 14 న పరీక్షలు ప్రారంభమవగా...మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్,కస్తూరిభా గాంధి బాలికల పాఠశాల,విశ్వశాంతి హై స్కూల్,జూపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ 169 మంది విద్యార్థులు హాజరు కాగా సోమవారం సాంఘిక శాస్త్రం నిర్వహించారు.పరీక్షలలో ఎలాంటి మాస్ కాపీయింగ్ కేసులు నమోదు కాలేదని పరీక్ష నిర్వాహకులు శ్రీనివాసచారి, కృష్ణమూర్తిలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

## -జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పోతన్న యాదవ్



ముధోల్: 13ఏప్రిల్:విజన్ ఆంధ్ర. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేద్దామని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బి. పోతన్న యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం కడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ మండల ఇంచార్జీ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ముఖ్య సమావేశం ఏర్పాటు చేసి బూత్ కమిటీల ను ఎన్నుకున్నారు. దీంతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను నెరవేరుస్తుందన్నారు. ఉచిత బస్సు, గృహ జ్యోతి, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇండ్లు తోపాటు తదితర సంక్షేమ పథకాలను అందజేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బాసర పుణ్యక్షేత్రానికి రూ.225 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారన్నారు. ముధోల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం రూ.200 కోట్లు మంజూరు చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ్ రెడ్డి, సత్యనారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అడ్డు అదుపు లేని స్కై బార్

## -అధికారుల పర్యవేక్షణ కరువు

## -మొదలు ఎప్పుడు అంతం ఎప్పుడు

## -గతంలో 10 దాటితేనే జరిమానాలు

## -రాత్రులు ఎప్పటి వరకు ముగిస్తుందో తెలియని వైనం

నిజామాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ ఏప్రిల్ 13; ( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ రుక్మిణి చాంబర్స్ పరిసర ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కై బార్ ఎప్పుడు ప్రారంభిస్తున్నారో ఎప్పుడు ముగిస్తున్నారో తెలియని పరిస్థితి. అర్ధరాత్రులు 12 నుంచి 4 గంటల మధ్యలో కూడా స్కైబార్ తెరిచి ఉంటుందని పలువురు దుకాణ యజమానులు ఆరోపిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి సిపిగా బాధ్యతలు స్వీకరించిన సాయి చైతన్య గత కొద్ది నెలల నుండి జిల్లా కేంద్రంలో ఎక్కడ కూడా 10 దాటిన తర్వాత హోటల్ పాన్ షాపులు కిరాణా దుకాణాలు వీటికి కూడా అనుమతి ఇవ్వకుండా 10 వరకే ముగించుకొని దుకాణాలకు తాళాలు వెయ్యాలని అలా కాకుండా 10 దాటిన తర్వాత కూడా తెరిచి ఉంచిన దుకాణాల యజమానుల పైన కేసులు విధించి జరిమానాలు కూడా విధించిన సంఘటనలు ఎన్నో ఉన్నప్పటికీ జిల్లా నడిబొడ్డులో హనుమాన్ జంక్షన్ కు సమీపాన స్కైబార్ అని నూతనంగా ఏర్పాటుచేసిన బార్ అండ్ రెస్టారెంట్ ఎప్పుడు తెరుస్తున్నారు ఎప్పుడు ముగిస్తున్నారు ఎప్పుడు బంద్ చేస్తున్నారో తెలియని పరిస్థితి అధికారులు మాత్రం నమ్మకు నిరుస్తున్నట్టుగా చోద్యం చూస్తున్నారని బారు ముందర వాహనాలు పార్కింగ్ చేయడంతో రాకపోకాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలుమార్లు అధికారులకు విన్నవించిన ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు బారు యజమానులు ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో సీనియర్ నాయకులుగా చలామణి అవుతున్నారని ఇలాంటి పరిస్థితులలో వారిని కదిలించడం కూడా చాలా ఇబ్బందిగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సదరు బారు యజమానులను అదుపులోకి తీసుకొని స్కై బార్ 10 గంటల వరకు ముగిసేటట్లుగా చర్యలు తీసుకోవాలని రోడ్డుపైన అస్తవ్యస్తంగా నిలుపుతున్న వాహనాలను అదుపు చేయాలని జిల్లా కేంద్రవాసులు కోరుతున్నారు.

# మాజీ మంత్రిని కలిసిన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ

ముధోల్: 13ఏప్రిల్:విజన్ ఆంధ్ర : నిర్మల్ జిల్లా కేంద్రంలో మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పోతన్న యాదవ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవలే పోతన్న యాదవ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో జిల్లా సెక్రెటరీ పదవి ఇవ్వడంతో పార్టీ అభివృద్ధి దిశగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రామ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగ శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రాణప్రతిష్టపన

## హాజరైన స్వచ్ఛభారత్ బ్రాండ్ అంబాసిడర్ సాయినాథ్ మహారాజ్



ముధోల్ :ఏప్రిల్ 13:విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రమైన ముథోల్ లోని తహసిల్ కార్యాలయం వెనుక గల నాందేడ్ గల్లీలో నూతనంగా నిర్మించిన దత్త మందిరం, శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహం ప్రాణ ప్రతిష్టపన ఉత్సవాలు కన్నుల పండువగ జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య విగ్రహ ప్రాణ ప్రతిష్టపన మహోత్సవం నిర్వహించారు. మూడు రోజులపాటు జరిగే కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు విగ్రహ ఊరేగింపు తో పాటు రెండవ రోజు మందిర ప్రారంభం, దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్టపన ఉత్సవాలు, చివరి రోజు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహారాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛభారత్ బ్రాండ్ అంబాసిడర్ సాయినాథ్ మహారాజ్ వస్మత్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మొక్కలను పెంచాలని సూచించారు. అదేవిధంగా విద్యను ప్రోత్సహిస్తూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ భూగర్భ జలాలు పెంచే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మహిళల ఉన్నతికి కృషి చేయాలని అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడంతోపాటు రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆధ్యాత్మిక జ్ఞానంతోనే ఉన్నతమైన జీవితాన్ని పొందవచ్చని తెలిపారు. స్థానిక భక్తుల ఐక్యతతో మందిర నిర్మాణం తో పాటు విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉంటూ ముందుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీడీసీ అధ్యక్షుడు వరగంటి విటల్, భక్తులు భీమ్రావు పటేల్, మాధవరావు పటేల్, ఆనంద్ రావు పటేల్, పోతన్న, రాగోబా పటేల్, మాజీ ఎంపీటీసీ దేఉజి భూమేష్, గ్రామ పెద్దలు బయమొల్ల గంగాధర్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ టికెట్ జారీ చేసే పేపర్ బిండల్స్ చికెన్ సెంటర్ లో ప్రత్యక్షంపై విచారణ



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక చికెన్ సెంటర్ లో హుస్నాబాద్ ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ల దగ్గర ఉండవలసిన టికెట్ జారీ చేయవలసిన పేపర్ బిండల్స్ స్థానిక ఒక చికెన్ సెంటర్ లో ఉన్నాయన్న ఆరోపణలపై ఆర్టీసీ అధికారులు స్థానిక పోలీసులు ఆరా తీశారు. ఆర్టీసీ డిపోకు చెందిన టికెట్ పేపర్ బిండల్స్ ఎవరిచ్చారు ఎలా వచ్చాయి ఎక్కడినుంచి వచ్చాయి అనే విషయంపై స్థానిక చికెన్ సెంటర్ యజమానిని విచారించారు. ఈ సందర్భంగా అధికారులు ఆర్టీసీకి సంబంధించిన టికెట్ జారీచేసే పేపర్ బిండల్స్ ఎలా బయటికి వెళ్లాయి అనే దానిపై విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సంస్కృతి స్కూల్‌లో అంబేద్కర్ జయంతి

### - అంబేద్కర్ వేషధారణలో ఆకట్టుకున్న బాలుడు



చేవెళ్ల,ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి విద్యార్థి జీవితానికి మార్గదర్శకం అని ప్రిన్సిపాల్ రెహానా అన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్య ప్రాధాన్యతను బలంగా చాటి చెప్పిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముందస్తుగా చేవెళ్ల మున్సిపల్ పరిధి పామెన వార్డు శివారులోని సంస్కృతి స్కూల్‌లో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ రెహానా మాట్లాడుతూ... ఆయన దేశానికి చేసిన సేవలు, ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని వివరించారు. విద్య ద్వారా మాత్రమే సమానత్వం సాధ్యమని బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన సందేశాన్ని గుర్తు చేశారు. విద్యార్థులు అంబేద్కర్ జీవితం గురించి ప్రసంగాలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో చిన్నారులు విభిన్న వేషధారణలతో పాల్గొని పాల్గొన్నారు. అంబేద్కర్ వేషధారణలో ఆకట్టుకున్న బాలుడు మద్దెల సర్దార్ పటేల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో చైతన్యం కలిగిస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్ అందజేత



ముధోల్: 13ఏప్రిల్:విజన్ ఆంధ్ర. పదో తరగతి విద్యార్థులు పాఠశాలకు సోమవారం ఆర్వో వాటర్ ప్లాంట్ ను విరాళంగా అందజేశారు. ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు రూ.80వేల పోగుచేసి పాఠశాలకు ఆర్వో వాటర్ ప్లాంట్ ను అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. చదువుకున్న పాఠశాల కు పదో తరగతి విద్యార్థుల గుర్తుగా వాటర్ ప్లాంట్ ను అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సమితి, ప్రబంధకారిణి సలహా సమితి సభ్యులు , ప్రధానా ఆచార్యులు,ఆచార్యులు విద్యార్థులను అభినందించారు.

## అనాథ వృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత

### -వృద్ధులకు ఫ్రూట్స్ పంపిణీ చేసిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ ఏప్రిల్ 13:(విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ సోమవారం టౌన్ 6 పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రి నగర్ గ్రామంలో గల నిర్మల్ భవన్ లో అనాథ వృద్ధాశ్రమాన్ని పోలీస్ కమిషనర్ . సాయి చైతన్య, ఐపీఎస్. సందర్శించడం జరిగింది.

అక్కడ నివసిస్తున్న అనాథ వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులతో ఆత్మీయంగా మాట్లాడి , వారి ఆరోగ్యం మరియు అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ , సమాజంలో అనాథ వృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వారిని ఆదుకోవడం ద్వారా మనుష్యత్వాన్ని చాటుకోవచ్చని తెలిపారు. చిన్న సహాయం కూడా వారికి ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని , అందరూ సేవాభావంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా నిజామాబాద్ ఇన్చార్జి ఏసిపి రాజా వెంకటరెడ్డి , ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, నిజాంబాద్ సౌత్ రూరల్ సీఐ సతీష్ కుమార్ ట్రాఫిక్ సిఐ ప్రసాద్, ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వినోద్ , టౌన్ 6 ఎస్. ఐ వెంకట్ రావ్ , గ్రామ సర్పంచ్ నరాల జ్యోతి , నిర్మల్ భవన్ సిస్టర్ రోసుమ్మ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ను ధరించాలి

### - ముధోల్ సీఐ రవీందర్ నాయక్

ముధోల్: 13ఏప్రిల్:విజన్ ఆంధ్ర : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని ముధోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన పల్లె ప్రగతి ప్రణాళిక లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అలైవ్- అరైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఈనెల 13వ తేదీ నుండి 18 వరకు అలైవ్- అరైవ్ కార్యక్రమాన్ని న్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ద్విచక్ర తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని దానివల్ల కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయి పరిస్థితి ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సిస్, సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్, ఉప సర్పంచ్ కోరి లావణ్య -సాయి, ఈవో అన్వర్ అలీ, నాయకులు తాటివార్ రమేష్, జీవన్,మోహన్ యాదవ్, వార్డు సభ్యులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 16న 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సదస్సులు: - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 13,( విజన్ ఆంధ్ర ) ఆదిలాబాద్ జిల్లాలో ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించనున్న 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సదస్సులను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు ఆఫీస్ నుండి గూగుల్ మీట్ నిర్వహించి ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సదస్సుల నిర్వహణ, వేసవిలో త్రాగునీటి సరఫరాపై కార్యాచరణ ప్రణాళిక పై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల ఏప్రిల్ 16వ మండల సదస్సులలో ప్రజాప్రతినిధులందరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. సదస్సుల నిర్వహణలో భాగంగా పోషణ్ మాస్ స్టాల్స్‌తో పాటు గర్భిణీలకు సీమంతాల కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా, పంటల మార్పిడి, సాయిల్ హెల్త్ కార్డ్‌ల ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గత పది రోజులుగా జిల్లాలో జరిగిన పారిశుధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, హెల్త్ వారోత్సవాల విజయాలను ఫోటోలతో



కూడిన ఇన్ఫోగ్రాఫిక్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సులో వివరించాలని ఎంపీడీఓలను ఆదేశించారు. అలాగే, బాల్య వివాహ రహిత పంచాయతీలుగా తీర్మానం చేసిన గ్రామాలకు ప్రత్యేక గుర్తింపునివ్వాలని సూచించారు.

వేసవి తీవ్రత దృష్ట్యా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథకు అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయ వనరులను సిద్ధం చేయాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా ప్రజల నివాసాల వద్దకే నీటిని సరఫరా చేయాలని స్పష్టం చేశారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సదస్సుల్లో అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు, ఇతర ప్రభుత్వ లబ్ధిని పంపిణీ చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం 8వ పోషణ పక్వాడ పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ గూగుల్ మీట్, పోస్టర్ ఆవిష్కరణలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఆర్డీఓ రవీందర్, జడ్పీ సీఈఓ రవి, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ రాజు, డిపిఓ రమేష్, మిషన్ భగీరథ ఈఈ చంద్రమోహన్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, ఎంపీడీవో లు, తహసీల్దార్లు, సీడీపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేద్దాం

నిజామాబాద్, ఏప్రిల్ 13 :(విజన్ ఆంధ్ర )రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ ల అధ్యక్షతన అరైవ్ -- అలైవ్ కార్యక్రమం అమలుపై గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో భాగంగానే ఆర్మూర్ మండలం పిప్రి గ్రామంలో జరిగిన గ్రామ సభలో జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేసేలా కలెక్టర్ సమక్షంలో అంగన్వాడి కార్యకర్త, ఆశా వర్కర్, ఇతర గ్రామ పెద్దలతో కూడిన తొమ్మిది మంది సభ్యులు గల రోడ్ సేఫ్టీ కమిటీని ఎన్నుకున్నారు. రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో, రాష్ట్రంలో లెక్కకు మిక్కిలి రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఫలితంగా అనేక కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు నియంత్రించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ స్థాయి అత్యున్నత అధికారులు ప్రజల్లో అవగాహనను పెంపొందిస్తూ వారిని భాగస్వాములు చేసేందుకు అరైవ్ -- అలైవ్ పేరిట కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమాల ఔన్నత్యాన్ని గుర్తిస్తూ ప్రతి ఒక్కరూ భాగస్వాములై, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తమవంతు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. హెల్మెట్ ను భారంగా భావించకూడదని, ప్రమాద సమయాలలో ప్రాణాలను రక్షించే శిరస్త్రాణంను ద్విచక్ర వాహనదారులు తప్పక ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు విధిగా సీట్ బెల్టు ధరించాలని హితవు పలికారు. ట్రాఫిక్ నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి చేయకూడదని సూచించారు. ఈ విషయాలపై వాట్సప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకుని విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రామ పెద్దలకు మార్గనిర్దేశం చేశారు. కాగా, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో క్షతగాత్రులకు తక్షణ సహాయం అందించేందుకు చొరవ చూపాలని అన్నారు. ఈ తరహా చొరవ చూపిన వారికి ప్రభుత్వం రహ్-వీర్ కింద 25 వేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేస్తుందని తెలిపారు. క్షతగాత్రులకు సహాయపడితే ఏమైనా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమోననే అపోహలను విడనాడి, విలువైన నిండు ప్రాణాలను కాపాడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా గ్రామ సభలో పలు తీర్మానాలు చేశారు. వచ్చే నెల మే 1వ తేదీ నుండి గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడాలని, గంజాయి, మత్తు పదార్థాలను విక్రయించే వారి సమాచారాన్ని అందించిన వారికి తగిన పారితోషికం అందిస్తూ వారి పేర్లను గోప్యంగా ఉంచాలని, గ్రామంలో ప్రతి ఒక్కరు తప్పక హెల్మెట్ ధరించాలని, రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు అవగాహన కల్పించాలని, శబ్ద కాలుష్యాన్ని కలిగించే డీ.జేలను నిషేధించాలని ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ గ్రామ సభకు సర్పంచ్ కిరణ్ అధ్యక్షత వహించగా, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ దుర్గాప్రమీల, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర రావు, ఎంపీడీఓ శివాజీ, తహసిల్దార్ సత్యనారాయణ, ఎం.పీ.ఓ శ్రీనివాస్, ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ సత్యనారాయణ, ఎం.వీ.ఐ రాహుల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మురళి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అందరి సౌకర్యార్థం నీటి వసతి

## - కిషన్ గంజ్ లో వాటర్ ట్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా...

నిజామాబాద్ ఏప్రిల్13 : (విజన్ ఆంధ్ర )గ్రామీణులు, కూలీల సౌకర్యార్థం నీటి వసతిని కల్పించడం సంతోషకరమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. ది కిషన్ గంజ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం గంజ్ లో వాటర్ ట్యాంక్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కిషన్గంజ్ కు జిల్లా వ్యాప్తంగా అనేకమంది నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడానికి వస్తుంటారన్నారు. వేసవిలో వారి సౌకర్యార్థం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే వ్యాపార కేంద్రాల్లో అనేక మంది కూలీలు పనిచేస్తుంటారని, వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణంలో తన ట్రస్టు ద్వారా సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. అలాగే తొందర్లోనే



కిషన్ గంజిలో సీసీ రోడ్డు వేయించేల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇందూరు అభివృద్ధి తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, మర్చంట్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కోలా రామ్, అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అనంపల్లి చందు, కోశాధికారి వినోద్, హమాలీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి

పెన్ పహాడ్, ఏప్రిల్ 13(విజన్ ఆంధ్ర ): మండలంలోని దూపహాడ్ గ్రామంలో సోమవారం విద్యుత్ షాక్ తగిలి రెండు పాడి గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. గ్రామానికి చెందిన రైతు దొంగరి మురళయ్య తన పాడి గేదెలను మేపడానికి తీసుకువెళ్తుండగా, దొంగరి భద్రయ్య పొలం వద్ద ఈ ప్రమాదం సంభవించింది.

అక్కడ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో గేదెలు విద్యుత్ ఘాతానికి గురయ్యాయి. కళ్లముందే పాలిచ్చే గేదెలు ప్రాణాలు కోల్పోవడంతో రైతు మురళయ్య కన్నీరుమున్నీరయ్యారు. మృతి చెందిన గేదల విలువ సుమారు రెండు లక్షల రూపాయల పైనే ఉంటుందని బాధితుడు వాపోయాడు.



ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, తమను ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నారు.

# బౌరంపేటలో రూ.100 కోట్ల సర్కారు భూమి 'స్వాహా'?

## ఎక్స్-సర్వీస్‌మెన్ కోటా పేరుతో భారీ భూకుంభకోణం!

## నిబంధనలకు విరుద్ధంగా సర్వే.. అదనపు కలెక్టర్‌కు ఆకుల సతీష్ ఫిర్యాదు

## అక్రమ నిర్మాణాలను కూల్చేయాలని డిమాండ్; స్పందించకుంటే ధర్నాకు సన్నద్ధం

దుండిగల్, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర):హైదరాబాద్ శివారులో భూముల ధరలకు రెక్కలు రావడంతో భూబకాసురుల కన్ను ప్రభుత్వ భూములపై పడింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా బౌరంపేట గ్రామంలో దాదాపు రూ.100 కోట్ల విలువైన 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు రంగం సిద్ధమైందని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ సంచలన ఆరోపణలు చేశారు. అక్రమ ఉత్తర్వుల ద్వారా ప్రభుత్వ భూమిని ప్రైవేటు పరం చేసే కుట్ర జరుగుతోందని ఆయన సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు 'ప్రజావాణి'లో ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు.

**అక్రమాల పుట్ట.. సర్వే నెంబర్ 166/1!**

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. బౌరంపేటలోని సర్వే నెంబర్ 166/1లో ఉన్న విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారు. వాస్తవానికి ఎక్స్-సర్వీస్‌మెన్ కోటా కింద 166/9లో భూమి కేటాయించినట్లు రికార్డులు సృష్టించారని, కానీ అక్కడ భూమి అందుబాటులో లేకపోవడంతో, అత్యంత విలువైన 166/1 సర్వే నెంబర్ భూమిని కబ్జా చేసి ఫెన్సింగ్ వేసుకున్నారని సతీష్ పేర్కొన్నారు.

**ముఖ్యమైన ఉల్లంఘనలు ఇవే:**

చట్టవిరుద్ధమైన సర్వే: తెలంగాణ సర్వే అండ్ బౌండరీస్ చట్టం (1923) ప్రకారం పక్కనే ఉన్న భూ యజమానులకు నోటీసులు ఇవ్వకుండానే రహస్యంగా సర్వే నిర్వహించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అసైన్డ్ చట్టం ఉల్లంఘన: ఏపీ అసైన్డ్ లాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్) చట్టం-1977 ప్రకారం, కేటాయించిన భూమిని విక్రయించడం నేరం. కానీ ఇక్కడ భూములను పలుమార్లు విక్రయించి రిజిస్ట్రేషన్లు కూడా



చేశారని ఆరోపించారు.

అధికార పరిధి అతిక్రమణ: జి.ఓ.ఎంఎస్ నం. 307 ప్రకారం ఇటువంటి భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం రాష్ట్ర కేబినెట్‌కే ఉంటుంది. అయితే జిల్లా స్థాయి అధికారులు ప్రొసీడింగ్స్ జారీ చేయడంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

**కోమటికుంట చెరువు కబ్జాపై మరో పోరాటం!**

బౌరంపేట భూములతో పాటు కోమటికుంట చెరువు ఆక్రమణలపై కూడా సతీష్ గళమెత్తారు. వాసవి కన్స్ట్రక్షన్ ప్రాజెక్ట్ పేరుతో చెరువు ఎఫ్‌టిఎల్ (ఫుల్), బఫర్ జోన్లలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల కళ్లు గప్పి ఈ నిర్మాణాలు జరుగుతున్నాయని, దీనివల్ల భవిష్యత్తులో పర్యావరణ ముప్పు వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**"ప్రభుత్వ భూమిని కాపాడటమే మా లక్ష్యం.**

ఔటర్ రింగ్ రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ భూమిని కాపాడి, అక్కడ ప్రభుత్వ పాఠశాల నిర్మించాలి. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ ఉత్తర్వులను రద్దు చేయాలి. లేనిపక్షంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా చేపడతాం అని ఆకుల సతీష్, సామాజిక కార్యకర్త డిమాండ్ చేశారు.

ఈ మేరకు 1. సర్వే నెంబర్ 166/1లో వేసిన అక్రమ ఫెన్సింగ్, నిర్మాణాలను తక్షణమే తొలగించాలి అన్నారు.

2. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన సబ్-డివిజన్లను రద్దు చేయాలి అని తెలిపారు. 3. చెరువు పరిధిలో వాసవి కన్స్ట్రక్షన్ పనులపై స్టే విధించి సమగ్ర విచారణ జరపాలి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, అరుణ్, ఎల్లస్వామి, కృష్ణారెడ్డి, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అధికారులకు వినతి పత్రం అందజేశారు

# ప్రమాదాల నివారణకు రహదారి నియమాలే రక్షాకవచం

## -కొప్పునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రతిజ్ఞ జిల్లా విద్యాశాఖ ఆదేశాలతో అవగాహన సదస్సు



చిన్నంబావి, ఏప్రిల్ 13 (విజన్ఆంధ్ర ప్రతినిధి): రహదారి నిబంధనలపై అవగాహన కలిగి ఉండటం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చని చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు మన్నెకొండ తెలిపారు. వనపర్తి జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు సోమవారం పాఠశాలలో విద్యార్థులతో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకోవాలని, నిబంధనలు పాటించడాన్ని బాధ్యతగా గుర్తించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు రాఘవేంద్ర, శ్యామలీల, వనిత, గాయత్రి, బీచుపల్లిలు మాట్లాడుతూ.. అతివేగం, అజాగ్రత్త వల్ల కలిగే అనర్థాలను వివరించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులను కూడా రోడ్డు భద్రతపై చైతన్యపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాల తనిఖీ



మునుగోడు ఏప్రిల్ 12(విజన్ఆంధ్ర న్యూస్) వడ్ల కొనుగోలు కేంద్రాల్లో వివరాల నిర్వహణ సక్రమంగా ఉండాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ స్పష్టం చేశారు,ఆదివారం రోజున మండల పరిసర ప్రాంతాల్లో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలు ఆకస్మిక వర్షంకు తడవకుండా టార్పలీన్ పట్టాలను వాడాలని సూచించారు, రైతులు వడ్లను ఎప్పుడు తెచ్చారు. క్రమ సంఖ్య ప్రకారం వివరాలు నమోదు చేస్తున్నారా అని ఆరా తీశారు,

రైతు వివరాలను రిజిస్టర్ ను పరిశీలించారు, ప్యాడి ప్రొక్యూర్ మెంట్ కేంద్రాల్లో తాగు నీళ్లు,నీడ ఖచ్చితం గా ఉండాలని స్పష్టం చేశారు,ఎవ్వరు బాధ్యతా రాహిత్యంగా ఉన్నా చర్యల కోసం సిఫారసు చేస్తానని రఘునందన్ హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి భాధ్యత

నేలకొండపల్లి, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) : రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని నేలకొండపల్లి ఏఎస్సై లతీఫ్ షరీఫ్ పేర్కొన్నారు. మండలం లోని ఆజయ్ండా లో సోమవారం రోడ్డు భధ్రత వారోత్సవాల పై అవగాహాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రమాదాల పై ప్రజలకు అవగాహాన కల్పించాలని సూచించారు. ప్రయాణం చేసేటప్పుడు ఇంటి వద్ద ఉన్న కుటుంబం ను మనం గుర్తుంచుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. మైనర్లకు వాహానాలు ఇవ్వద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజావత్ శివాజీ, ఉప సర్పంచ్ పూల్సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు. కానిస్టేబుల్ రాజేష్. అంగన్వాడీ టీచర్ చంద్రావతి, వీవో,అధ్యక్షురాలు కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, తేజావత్ నరేష్, సుశీల, లక్ష్మణరావు, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# పుల్కల్‌లో అగ్నిప్రమాదం: ఇళ్లు కోల్పోయిన బాధితులకు మాజీ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి భరోసా

చౌటకూర్ ఏప్రిల్ 13( విజన్ ఆంధ్ర) :– పుల్కల్ మండల కేంద్రంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా దగ్ధమై, నిరుపేద కుటుంబాలు కట్టుబట్టలతో రోడ్డున పడ్డాయి. పుల్కల్ లో ప్రమాదవశాత్తు జరిగినా అగ్నిప్రమాదంలో అవుసలి లక్ష్మణ్ చారి, అవుసలి పాండురంగం ఇండ్లు దగ్ధమయ్యాయి.ఈ హృదయవిదారక ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ భిక్షపతి స్పందించారు. ప్రమాద బాధితులను స్వయంగా పరామర్శించి, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

?ప్రమాద స్థలాన్ని పరిశీలించిన భిక్షపతి, బాధిత కుటుంబాల దీనస్థితిని చూసి చలించిపోయారు.తక్షణ సాయంగా నిత్యావసరాల పంపిణీ అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ఇరు కుటుంబాలకు ఆయన తక్షణ సహాయం అందించారు. మళ్ళీ సాధారణ జీవితం గడిపేందుకు అవసరమైన ఆర్థిక సహాయంతో పాటు, నిత్యావసర సరకులను అందజేశారు. బియ్యం, వంట నూనె, పప్పు ధాన్యాలతో కూడిన కిట్లను స్వయంగా పంపిణీ చేసి వారి ఆకలి తీర్చే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మన బాధ్యత అని, ప్రమాదంలో నివాసాలను కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం కూడా స్పందించి ఈ



పేద కుటుంబాలకు నష్టపరిహారం అందించి, పక్కా గృహాలను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపద సమయంలో తమ వద్దకు వచ్చి ఆర్థికంగా, మానసికంగా ధైర్యం కల్పించిన భిక్షపతికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రిష్ణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచ్ తీరుపై ప్రజావాణిలో ఫిర్యాదు....

కారేపల్లి,ఏప్రిల్ 13(విజన్ ఆంధ్ర) తమ గ్రామానికి సంబంధించిన గ్రామ పంచాయతి తాగునీటి బోర్ నుండి అక్రమంగా నీటిని తరలిస్తున్నారని మధుర తండా గ్రామస్తులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే బజ్జ తండా గ్రామపంచాయతీ పరిధిలోని మధుర నగర్ తండా గ్రామానికి చెందిన తాగునీటి బోరు నుండి అక్రమంగా నీటిని తరలిస్తున్నారని,తమ గ్రామ పంచాయతీకి చెందిన ట్యాంకర్ ను సర్పంచ్ అనధికారికంగా కాంట్రాక్టర్కు ఇచ్చినట్లు తెలిసిందని ఆరోపించారు.ఈ ట్యాంకర్ సాయంతో గ్రామపంచాయతీ అవసరాలకు కాకుండా ఆ కాంట్రాక్టర్ తన వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకుంటున్నారని,ఈ విషయమై గ్రామస్తులందరం కలిసి ప్రశ్నించగా తమపై దురుసుగా ప్రవర్తించారని ప్రజాపానిలో ఫిర్యాదు చేశారు.పంచాయతీ ట్యాంకర్ ను కాంట్రాక్టర్కు ఇవ్వడానికి ఎలాంటి అధికారిక అనుమతిగాని, గ్రామపంచాయతీ తీర్మానం లేనప్పటికీ అనధికారికంగా వినియోగపించబడుతుందని అన్నారు.ఈ విషయమై ఎంపీడీవో శ్రీనివాసరావు చొరవ తీసుకొని సర్పంచ్ తో చరవాణిలో మాట్లాడి మిషన్ భగీరథ వాటర్ రానప్పుడు బోరు వాటర్ నీటిని




గ్రామాల్లో వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని,స్వప్రయోజనాల కోసం వినియోగించుకోకూడదని తెలిపి సమస్యను పరిష్కరించారు.కాగా గ్రామస్తులకు సదరు పంచాయతీ సర్పంచ్ కు జరిగిన వాగ్వాదంలో అసభ్య పదజాలంతో సర్పంచ్ హనుమంతరావును దూషించారని స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు ఎస్సై బైరు గోపి ఇరువురితో మాట్లాడి ఇరువురి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరచుకోవాలని,ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సమస్య జటిలం కాకుండా పరిష్కరించారు.

# గ్రామాభివృద్ధితో పాటు రోడ్డు భద్రతపై దృష్టి

## గ్రామ సభలో రోడ్డు భద్రతపై సర్పంచ్, ఎస్సై సూచనలు

బెల్లంపల్లి ఏప్రిల్ 13 విజన్ ఆంధ్ర కాసిపేట మండలం తాటిగూడ గ్రామపంచాయతీలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులతో పాటు రోడ్డు భద్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

గ్రామ సభలో సర్పంచ్ మడావి వెంకటేష్, దేవాపూర్ ఎస్సై గంగారం మాట్లాడుతూ గ్రామాభివృద్ధి అంటే కేవలం సిమెంట్ రోడ్లు నిర్మించడం మాత్రమే కాకుండా, ఆ రోడ్లపై ప్రజలు సురక్షితంగా ప్రయాణించడం కూడా ముఖ్యమని తెలిపారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. గ్రామ వీధుల్లో అతివేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమని, వేగ నియంత్రణ పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు.

ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలు, చెత్త తొలగిస్తున్నామని, దీంతో మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపిస్తాయని తెలిపారు. చిన్నారులకు వాహనాలు



ఇవ్వడం చట్టవిరుద్ధమని, మైనర్ డ్రైవింగ్‌ను నివారించాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి గ్రామాన్ని ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తమ్మినేడి విజయలక్ష్మి, శ్యామ్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఉపాధి హామీ ఈసీ మల్లేష్, వార్డు సభ్యులు, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు



అందోల్ ఏప్రిల్ 13(విజన్ ఆంధ్ర ప్రతినిధి)మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో సోమవారం రోడ్డు భద్రత గురించి గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలకు అవగాహన కలిగించుటకు పోలీస్ సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్లు హాజరు కావడం జరిగింది. గడి పెద్దాపూర్ గ్రామపంచాయతీ యందు 99 డేస్ ఆక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రోడ్డు భద్రత అవగాహన సంబంధించి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనికి గడిపెద్దపూర్ గ్రామ సర్పంచ్ హరికృష్ణ అధ్యక్షత వహించడం జరిగింది. గ్రామ రోడ్డు భద్రత కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమం సంబంధించిన సర్పంచ్ తో సహా మొత్తం పదిమంది సభ్యులుగా ఉంటారు. అవగాహన సదస్సు అనంతరం మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీ నందు ఉన్న పోలీసు సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్లు తో వాట్సాప్ కాల్ ద్వారా అందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. రోడ్డు యాక్సిడెంట్ జరగకుండా ఉండడానికి గల జాగ్రత్తలు సూచిస్తూ చిన్నచిన్న పొరపాట్ల వల్ల జరిగే రోడ్ యాక్సిడెంట్లను టీవీ స్క్రీన్ నందు అందరికీ చూపించడం జరిగినది. ఈకార్యక్రమం అనంతరం గ్రామంలో గల రోడ్డు గుంతలను గ్రామపంచాయతీ సిబ్బంది సాయంతో కూర్చడం జరిగినది రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలను గ్రామపంచాయతీ సిబ్బంది సాయంతో తొలగించడం జరిగినది. ఈకార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పోలీస్ శాఖ సిబ్బంది గ్రామ సర్పంచ్లు కార్యదర్శులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం



అలంపూర్ ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం బింగిదొడ్డి గ్రామంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాధాగోపాల్ ఆధ్వర్యంలో సోమవారం అరైవ్ ఆలైవ్ అనే కార్యక్రమం నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమానికి పోలీస్ డిపార్ట్మెంట్ అడిషనల్ ఎస్పీ కె శంకర్ ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న యాక్సిడెంట్ లను ఉద్దేశించి ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి తక్కువ స్పీడుతో వెళ్లాలని మీ ప్రాణాలను రక్షించుకోవాలని తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలను నడపరాదు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు. చిన్న పిల్లలకు బైకులు, సెల్ ఫోన్లు ఇవ్వరాదని ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించి మీయొక్క ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రాదు కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్డుపై వెళ్లేటప్పుడు జాగ్రత్తగా అటూ ఇటూ చూసి వెళ్ళవలెను. పట్టణాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటిస్తూ వాహనాలను నడపాలని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగినది

ఐజ ఎస్సై పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మనం మొబైల్ ఫోన్లకు పౌచ్ ఎలా అయితే వేసుకుంటాము అలానే మన తలకు హెల్మెట్ పెట్టుకోవాలని ఆ మొబైల్ ఫోన్ పోతే తిరిగి తెచ్చుకోగలం కానీ ప్రాణం పోతే ఎవరు కూడా తెచ్చుకోలేమని తెలిపారు. ఆ కుటుంబం రోడ్డున పడుతున్నది కాబట్టి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి మద్యానికి దూరంగా ఉండి వాహనాలను నడపాలని తెలియజేయడం జరిగినది. గ్రామ సర్పంచ్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలపడం జరిగింది. బిజెపి ఐజ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి. అదేవిధంగా చిన్నపిల్లలకు వాహనాలు మొబైల్ ఫోన్ కొనివ్వరాదు. ఒకవేళ ఇచ్చిన వాళ్లకు జాగ్రత్తలు పాటించాలని కుటుంబ తల్లిదండ్రులు పెద్దలు తెలియజేయాలని చెప్పారు. తాయన్న మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, మద్యానికి బానిస కాకూడదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ శివప్ప, పాఠశాల హెడ్మాస్టర్ రామేశ్వర్ దాస్, వార్డు మెంబర్లు, ప్రజా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనడం జరిగినది.

# మాపై దాడి చేశారు...

### మాకు ఎలాంటి న్యాయం కాలే..

### సిపికి ఫిర్యాదు చేసిన దళిత కుటుంబం...

విజన్ ఆంధ్ర (శంకరపట్నం ఏప్రిల్ 13) మాకు అన్యాయం జరిగిందని కరీంనగర్ కమిషనర్ గౌస్ ఆలమును దళిత కుటుంబం సోమవారం వేడుకుంది. ఈ సందర్భంగా బాధితులు దళిత వర్గానికి చెందిన దాసరి పద్మ మొగిలయ్య మాట్లాడారు. మా కుటుంబం పై మైనారిటీ వర్గానికి చెందిన ఓ కుటుంబం దాడి చేసి, తన భార్యతో పాటు తన కుమార్తె చంటి బిడ్డ తల్లి అని చూడకుండ మా ఇంటికి వచ్చి డిసెంబర్ 16/2025న చితక బాధారని కేశవపట్నం పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఎలాంటి న్యాయం జరగలేదని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన





ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమానికి హాజరైన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం నువ్వు వేడుకోగా సానుకూలంగా స్పందించి శాఖ పరంగా విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పద్మ మొగిలయ్య తెలిపారు.

శాఖ పరంగా అట్రాసిట్ కేసు నమోదు చేశాం

కోర్టులో కేసు సార్ షిట్ కూడా వేశాం...

హుజురాబాద్ ఏసిపి వి మాధవి..

2025 డిసెంబర 16న కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొలంగూర్ గ్రామంలో బీసీ కాలనీలో మొలంగూర్ గ్రామానికి చెందిన దాసరి మొగిలయ్య అదే గ్రామానికి చెందిన మైనార్టీ వర్గానికి చెందిన కుటుంబం ఇంటిపై వచ్చి దాడి చేసినట్లు ఫిర్యాదు చేయగా బాధితుల ఫిర్యాదు మేరకు కేశవపట్నం ఎస్సై కే శేఖర్ రెడ్డి కేసు నమోదు చేయగా చట్ట ప్రకారం క్షేత్రస్థాయి విచారణలు, సాక్షుల వాంగ్మూలాలను వీడియో చిత్రీకరణలు చేసి, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కోర్టులో షార్ సీట్ కూడా వేయడం జరిగింది ఎలాంటి ఒత్తిడి నాకు తగ్గకుండా చట్టపరంగా పోలీస్ శాఖ పరంగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కోర్టులో సమర్పించినట్లు హుజరాబాద్ ఏసిపి వి మాధవి వివరణ ఇచ్చారు.



## పోనకల్ గ్రామపంచాయతీలో రోడ్ సేఫ్టీపై గ్రామసభ

జన్నారం, ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) : పోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ పై గ్రామసభ నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజున జన్నారం మండలంలోని పోన కల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రోడ్ సేఫ్టీపై గ్రామ సభ నిర్వహించి ఆటో, జీపు డ్రైవర్లకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ రహదారులపై ప్ర యాణించే సమయంలో వాహనదారులు హెల్మెట్, సిట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ట్రాఫి క్ సంకేతాలను గౌరవించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. నిర్లక్ష్య డ్రైవింగ్ ములం గా ప్రమాదలు జరిగి ఎన్నో కుటుంబాలు చిన్నాభి న్నం అయ్యాయని అన్నారు. అనంతరం ఇటీవల రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డులు అందుకున్న 108 ఈఎంటి కిషన్, పైలట్ రఫిక్ ల ను శాలవలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అప్పాల జలపతి, వార్డు సభ్యులు మోసిన్ షా ఖాన్, మర్రిపెల్లి అంజన్న, సుగుణ, సౌడం రవి, కార్యదర్శి రాహుల్ రజాక్, మహేందర్, బిల్ కలెక్టర్ అనిల్ గ్రామపంచాయతి సిబ్బంది,

## హనుమాన్ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా కాచం. హనుమాన్లు.

బాన్సువాడ ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర). గౌలిగూడ హనుమాన్ ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడిగా కాచం హనుమాన్లు ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా హజారే శంకర్, కార్యదర్శిగా సంగీతం విజయ్, అసిస్టెంట్ సెక్రటరీగా రమేష్ ప్లంబర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అరగొండ హనుమాన్లు, పబ్లిక్ సిటీ సెక్రటరీగా తోట సాయి బాబా, సిందే దత్తు, రాములు, అడ్వైజర్ గా పవర్ భూషణం, కుమ్మరి దత్తు, అడ్వైజర్ గా యదు బల్లే గంగాధర్, బసంత్, ఇంగోలి వెంకట్రావు, అశోక్, ఎదిబెల్లి, రాజు, గంగిశెట్టి సురేష్, తదితరులను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు తదితరు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు అవగాహన

## – ఎస్సై హనుమా నాయక్

చిలుకూరు ఏప్రిల్ 13:( విజన్ ఆంధ్ర ) రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని చిలుకూరు ఎస్సై హనుమా నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంలో సోమవారం రోజు చిలుకూరు మండలం బేతవోలు గ్రామం లో గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ఏర్పాటు చేసిన అరైవ్ –అలైవ్ రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి రోడ్డు పై మోటార్ సైకిల్ నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ప్రతి ఒక్క డ్రైవరు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి వాహానానికి ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేతవోలు గ్రామ సర్పంచ్ వట్టికూటి నాగయ్య, ఉప సర్పంచ్ ఏడుకొండలు, చిలుకూరు మండల తహశీల్దార్

రెమిడాల దృవకుమార్, పంచాయతీ సెక్రెటరీ రామారావు,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్ లు,లారీ డ్రైవరు లు, ఆటో డ్రైవరు లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలి...

**సాలూర మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను చేయాలి.**

**సీపీఐ(ఎం-ఎల్ ) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్..**

బోధన్, ఏప్రిల్13 (విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతు ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందో దానికి స్వామినాథన్ సిఫారసుల ప్రకారం రైతు దుక్కి దున్ని, నారు పోసి, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ కూలీలు, ఇంటి యజమాని కూలీ, బ్యాంకు అప్పులు ప్రైవేటు అప్పులు, వడ్డీలు మూర్పిడి ఖర్చులు వీటి అన్నిటిని కలుపుకొని మొత్తం ఖర్చుల పైన 50 శాతం రైతుకు లాభం వచ్చేటట్లు రైతు పంటలకు ధర ఇవ్వాలని స్వామినాథన్ సిఫారసులు చెబుతున్నాయని దాని ప్రకారం ఒక క్వింటాల్కు 4000 పైనే అవుతుందని కావున నేడు రైతుకు ఒక క్వింటాలుకు 4000 లు అయిన ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ ఆధ్వర్యంలో సాలూర మండలంలో ధర్నా చేసి తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ సాలూర మండల పరిధిలో రైతాంగం అధిక శాతం మొక్కజొన్నను వేశారని మొక్కజొన్న కేంద్రాలను కూడా ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే చిన్న సన్న కారు రైతులు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం మూలంగా ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తరుగు పేరా మ్యాచర్ పేరా ఎలాంటి నష్టం లేకుండా కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు ఇల్లెపు గంగారం, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు దేవయ్య, రమేష్, గంగారాం, సుధాకర్, రాజు, గంగారాం, సాలూర మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ



కారేపల్లి,ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు.కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 70 శాతం,ప్రథమ సంవత్సరం విద్యార్థులు 50 శాతం ఉత్తీర్ణత సాధించారు.ప్రథమ సంవత్సరం ఎంపీసీలో సాత్విక 450 మార్కులు,ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో దీక్షిత 850 మార్కులు తో ప్రథమ స్థానంలో నిలిచారు బైపీసీ ప్రథమ సంవత్సరంలో విష్ణు 346, ద్వితీయ సంవత్సరంలో గాయత్రి 835 మార్కులు సాధించారు.సీఈసీ మొదటి సంవత్సరం హన్సిక 338,ద్వితీయ సంవత్సరంలో స్వప్న 705 మార్కులు సాధించారు.హెచ్ఇసిలో ఆకాంక్ష 379 మార్కులు,ద్వితీయ సంవత్సరంలో ఉషశ్రీ 813 మార్కుల తో ప్రథమ స్థానంలో నిలిచారు.ఎంపి హెచ్ డబ్ల్యు ద్వితీయ సంవత్సరంలో సాత్విక 947,పావని936 మార్కులతో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచి,ద్వితీయ సంవత్సరంలో కళాశాల టాపర్లుగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యం

**-రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలి.**

**-చారకొండ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్**

చారకొండ,ఏప్రిల్ 13 (విజన్ఆంధ్ర )మండల కేంద్రంలోని రైతు వేదికలో రోడ్డు భద్రతపై అవగాహన సభ నిర్వహించారు.అనంతరం గ్రామంలో రోడ్డు భద్రత కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జాతీయ రహదారి పై చారకొండ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ జమ్మికింది బాలరాం,తాసిల్దార్ ఉమా,ఎస్ఐ పి.వీరబాబు అధ్యక్షతన గ్రామ పంచాయతీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రజలకు,రైతులకు మహిళలకు ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా రోడ్డు భద్రతపై వాహనదారులకు,గ్రామ ప్రజలకు,యువతకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు.హెల్మెట్ లేకుండా ప్రయాణించడం,డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్లు మాట్లాడడం,డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం,మద్యం సేవించి వాహనం నడపడం,సీట్ బెల్ట్ ఉపయోగించుకోకపోవడ,ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం ఈ చర్యలు ప్రమాదాలకు దారితీస్తావని అన్నారు.విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు ఇతరులకు కూడా ఇలాంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఆయన అన్నారు.

చారకొండ ఎస్సై పి.వీరబాబు మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి సంవత్సరం అనేకమంది మరణిస్తున్నారని దానివల్ల ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రాణం ఎంతో విలువైందని సీట్ బెల్ట్ లేకుండా మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపకూడదని ఆయన సూచించారు.త్రిబుల్ డ్రైవింగ్ ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ రేస్ డ్రైవింగ్ నిర్లక్ష్యంగా వేగంగా నడపడం చేయకూడదని మైనర్లు వాహనాలు నడపడం నేరమని ఆయన తెలిపారు.వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ వాహన రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ ఫిట్నెస్ సర్టిఫికెట్లు పరిమితులు మొదలైనవి ఎల్లప్పుడూ వాహనలలో ఉండాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కీసర మల్లేష్,కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకలి గణేష్ గౌడ్, మారిపాకుల మహేష్ గౌడ్,చింతపల్లి చండీశ్వర్ గౌడ్,కందికంటి శివ,గుండె శీను,గుండె శివ,వార్డు సభ్యులు జంగయ్య,పల్స వెంకటయ్య,వివిధ శాఖ అధికారులు,పోలీస్ సిబ్బంది,మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సమస్యలపై స్పందించిన సర్పంచ్ లావుడ్య పూర్ణ

**-సమస్యను పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ కి వినతి.**

కొత్తగూడెం ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) లక్ష్మీదేవిపల్లి మండలం ఉమ్మడి రేగళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని రేగళ్ళ,పెద్ద తండా,బావోజీ తండా,హరియ తండా,దుద్యా తండా గ్రామాలకు చెందిన ప్రజలు గత 20 సంవత్సరాలుగా సత్యసీల్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ఇండియన్ గ్యాస్ సేవలను పొందుతున్నారు.పంచాయతీలో సుమారు 2000 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.అయితే,ఈ సంవత్సరం జనవరి నెలలో ఈ కనెక్షన్లను ఆళ్లపల్లి మండలంలోని శ్రీ సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీకి మార్పిడం జరిగింది. ఈ ఏజెన్సీ సుమారు 55 కిలోమీటర్ల దూరంలో ఉండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గ్యాస్ సిలిండర్ తీసుకురావడానికి దూర ప్రయాణం చేయాల్సి రావడం,అలాగే రీఫిల్ కోసం కనీసం ఒక నెల రోజుల పాటు వేచి చూడాల్సి రావడం వల్ల ప్రజల దైనందిన జీవితంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ సమస్య గ్రామ ప్రజలకు పెద్ద భారంగా మారింది.

ఈ నేపథ్యంలో ఉమ్మడి రేగళ్ల గ్రామ ప్రజల వినతి మేరకు ప్రజల సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో సర్పంచ్ లావుడ్య పూర్ణ ఈ సమస్యని పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం సమర్పించారు.ఇండియన్ గ్యాస్ కనెక్షన్లను ప్రస్తుతం ఉన్న శ్రీ సమ్మక్క సారక్క గ్యాస్ ఏజెన్సీ నుండి మళ్లీ సత్యసీల్ గ్యాస్ ఏజెన్సీకి మార్చేందుకు సంబంధిత ఇండియన్ గ్యాస్ సేల్స్ మేనేజర్కు తగిన ఆదేశాలు జారీ చేయాలని,గ్రామ ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.



# ఆర్టిజన్ల సమ్మెకు స్థానిక బిఆర్ఎస్ బిఎస్పి మద్దతు

**-2025 వేతన సవరణ ప్రకారం జీతాలు చెల్లించాలి**

**- బుర్ర శ్రీనివాస్ గౌడ్ టిఆర్ఎస్ నాయకులు**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 13 : గత కొన్ని రోజులుగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ కార్యాలయం ముందు ఆర్టిజన్ల సమ్మె రోజురోజుకు ఉధృతం అవుతున్న నేపథ్యంలో సోమవారం రోజున ఈ ఆర్టిజన్లక కార్మికులకు మద్దతుగా బిఆర్ఎస్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిఎస్పీ నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ లు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు నిరసన సమ్మెకు దిగారని,దక్షిణ తెలంగాణ ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలలో వాటితోపాటు ట్రాన్స్కో జెన్కో సంస్థలలో దాదాపు 20వేల మంది విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు విధులను బహిష్కరించి సమ్మె బాట పట్టారన్నారు.దీంతో రాష్ట్రంలో ఎంపీడీసీఎల్ హుస్నాబాద్ డివిజన్ కార్యాలయం ముందు ఆర్టిజన్ కార్మికులు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారని,రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయా ప్రాంతాలలో ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. హుస్నాబాద్ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి వెట్టి చాకిరి చేయించుకోకుండా మమ్మల్ని గౌరవించాలన్నారు.2016 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం సుమారు 23,600 మంది కార్మికులను ఏపీ ఎస్సీబీ సర్వీస్ రూల్స్ తో కాకుండా ప్రత్యేకంగా స్టాండింగ్ ఆర్డర్స్ తో వాటి పేరుతో విలినం చేసిందన్నారు. అప్పటినుండి ఆర్టిజన్ కార్మికులకు ఏపీ ఎస్సీబీ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. వీటితోపాటు అనేక డిమాండ్లు సాధనకు పలు సందర్భాల్లో వినతి పత్రాలు ధర్నాలు చేపట్టినట్లుగా తెలిపారు. ఆర్టిజన్లు అందరిని జేఎల్ఎం గా కన్వెన్షన్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న 1600 మందికి కార్మికులు ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న 60 వేల మంది మీటర్ రీడర్స్ కేవలం నెలకు 2000 నుంచి 3000 జీతం మాత్రమే పొందుతున్నారని వీరికి జీవో నెంబర్ 11 ప్రకారం కనీసం వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయపరమైన ఆర్టిజన్ కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం విద్యుత్ సంస్థ యజమాన్యాల దిగిరాకుంటే కొద్ది రోజుల్లో విద్యుత్ పంపిణీ సేవలను నిలిచే ప్రమాదం ఉందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

